# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక








**"తారణ" ఉగాది ఉత్సవాలు**

**Ugadi Program**
**Saturday April 3, 2004**
**3:30 PM**
**Admission Free**
(for Cultural Program)
**See Page 27 for details**


Visit TFAS Home Page http://www.tfas.net ✿ January – February 2004

PRSRT STD
US Postage PAID

Address Service Requested

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

**Granite** **Marble** **Porcelain**
**Slate** **Ceramic** **Onyx**
**Travertine** **Tumbled Stones** **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers Free Estimates Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
6, Lake Shore Drive, Parsippany, NJ 07054

# తెలుగు జ్యోతి

సంపుటి : 21 సంచిక : 1
జనవరి - ఫిబ్రవరి 2004



**Board of Trustees**
**2002 & 2003**

**President**
***Dr. Satyaveni Rao***
6, Lake Shore Drive,
Parsippany, 07054
(973) 887-6152
president@tfas.net

**Vice-President & Cultural Events**
***Mr.Uppala Anantha Sudhaker***
30B, Reading Rd,
Edison, NJ 08817
(732) 906-9460
vicepresident@tfas.net

**Secretary**
***Mr. Chivakula Bhanu***
(732) 767-1955
19 Prestick Way
Edison, NJ 08820
secretary@tfas.net

**Treasurer**
***Ms. Kasinadhuni Radha***
34, Struble Lane
Dover, NJ 07801
(973) 366-2177
treasurer@tfas.net

**Membership Services**
***Mr. Pingali Subba Rao***
(973) 635-2467
membership@tfas.net

**Community Affairs & Special Projects**
***Dr. Kalasapudi Srinivasa Rao***
(718) 347-9070
projects@tfas.net

**Youth & IT Services**
***Mr. Lanka Sreekant***
(908) 730-7127
info@tfas.net

**Advisor**
***Mr. Dama Venkaiah***
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Founder Editor: Late Dr. Kidambi Raghunath**

**Editor: Dr. Murty P.Bhavaraju, Email: bhavaraju@optonline.net, Phone: (908) 252-9434**
**Associate Editors:** Mr.Anantha Sudhaker Uppala, Mrs. Radha Kasinadhuni
**Editorial Committee:** Mrs. Prabha Raghunath, Dr. Janani Krishna, Mrs. Bharati Bhavaraju, Dr. K.V. Rao, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr.Devarakonda Srinivasa Rao, Mr. Diwakar Peri, Dr.Pemmaraju Venugopala Rao


## మా మాట

2003లో అనివార్య కారణాల వలన తెలుగు జ్యోతి పత్రికలు ఆలస్యమయాయి. ఇది 2004లో మొదటి సంచిక. మన ఉగాది కార్యక్రమం రోజుకి రెండవ సంచికని, ఆ తరువాత ప్రతి రెండు నెలలకి ఒక సంచిక చొప్పున ప్రచురిస్తాము.

తె.క.స. కార్యవర్గము, నేను కలిసి శ్రీ ఉప్పల అనంత సుధాకర్‌ను, శ్రీమతి కాశీనాధుని రాధను Associate Editors గా ఎన్నుకున్నాము. మన Editorial Committee లో మరి కొన్ని మార్పులు జరుగుతాయి. ఆసక్తి ఉన్న క్రొత్త సభ్యులు చేరతారు. చాలా కాలంనుంచి పని చేస్తోన్న కొందరు retire అవుతారు.

రఘునాథ్‌గారు ఇండియాలో టైపు చేయించిన రచనలు ఇంకా వున్నాయి. టైపు చెయ్యవలసిన రచనలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఉప్పల అనంత సుధాకర్, ఉప్పల శైలజ, కాశీనాధుని రాధ, భావరాజు భారతి తెలుగు జ్యోతికి రచనలను టైపు చేస్తున్నారు. వీరికి కృతజ్ఞతలు. కంప్యూటరు ఉన్న ప్రతివారూ తెలుగు softwareను freeగా download చేసుకొనవచ్చు. అందువలన తెలుగు జ్యోతికి తమ రచనలను టైపు చేసి పంపితే మన volunteersకి శ్రమ కాస్త తగ్గుతుంది. మీరు మీరచనలను టైపు చేసుకుంటే మేముచేసే అచ్చుతప్పులు తగ్గుతాయి కూడా. మీరు రచయిత కాక పోయినా టైపు చేయడానికి సహాయం చేయ గల్గితే ఇంకా బాగుంటుంది. మీకు కావలసిన వివరాలను అడగండి. -- భావరాజు మూర్తి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President | 5 |
| New TFAS Board of Trustees | 5 |
| మకర సంక్రాంతి-చల్లా సత్యవతి | 7 |
| మెఱుపులు: వేమూరి వేంకట రామనాధం | 9 |
| సారస్వత సేతువు-ఆచార్య వెంకటరావు | 11 |
| అఖండ స్వప్నధార--దోర్నాదుల సుబ్బమ్మ | 13 |
| భారతావని--రమ్య | 13 |
| విలాపమో? విలాసమో? | 13 |
| పతాకం---చంద్రుపట్ల తిరుపతిరెడ్డి | 16 |
| అమెరికాలో ధనం-ఘనం--పరిణం శ్రీనివాసరావు | 17 |
| కూచిపూడి--బందా కనకలింగేశ్వరరావు | 19 |
| ఆత్మసంస్కరణం | 23 |
| తె.క.స. ఉగాది కార్యక్రమం | 27 |
| అమెరికా యాత్ర-- త మ్మర శేషగిరిరావు | 28 |
| జనవరి 26 --ధూపాటి శేషకుమారాచార్యులు | 30 |
| The World Traveller-Dr.Kidambi | 30 |


### ముఖచిత్రం

సంక్రాంతి ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి:

**Adults: Usha Saripella**
**Children: Ankita Saripella**


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December



The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## FROM THE PRESIDENT ....

Namaste. Sankranthi 2004 was a grand success. In spite of the inclement weather conditions 200 people attended the function. 75 children participated. Quite a few children and adults participated in Rangoli and expressed artistic talent. The children were adorable. Credit goes to the parents who encouraged them. The best part was to see grandchildren of our esteemed members on the stage.

Our special thanks to TLCA members especially Mrs. Garikapati Seetha garu for venturing in that snow storm and bringing 15 children and families. The kids mesmerized the audience with their performance in the play "Bhakta Prahlada"

Against quite a few odds I took the initiative to start Sankranthi celebrations in yr 2000, dedicated to the children of all ages and talents. It became an instant success. I request the members to keep this tradition alive.

On behalf of TFAS I like to thank all the volunteers and family members for their unconditional support.

Elections are over and a new team of trustees will take over soon. We will keep you posted. If you are interested, please join us on the 13th of March at 3:30pm in the Bridgewater temple when the new Trustees will elect the officers and the committee chairs.

TFAS will be celebrating Trimurthy day on the 13th of March and 20th anniversary of TFAS on the 3rd of April. Please join us for these events.

We are planning a special opening ceremony by children. Please call us if you are interested in enrolling your children. Looking forward to seeing you all on Trimurthy day.

**- Satyaveni**

## NEW TFAS BOARD OF TRUSTEES

The Nominating committee certified that the following candidates, duly proposed and seconded, met the requirements of the Trusteeship of TFAS and are duly elected, unopposed, as Trustees, to run the affairs of TFAS, for the period April 2004 – March 2006.

| | |
|---|---|
| Bhargava, Manju | Chaguturu, Ratnam |
| Krishna, Janani | Nandiwada, Prem |
| Oruganti, Venugopalakrishna | Pingali, Subbarao |
| Rayapudi, Sudhakar | Seethala, Ramakrishna |
| Vemuri, Madhavi | |

Alternate candidate: Sunitha Kanumuri

The Trustees, by the By-Laws of the Association, are the custodians of the Association and are required to manage the safekeeping of the assets of the Association.

I congratulate every one of the successful candidates and the committee extends their appreciation to the General Body for the privilege of serving the Association.

The Phase 2 of the Election process – will be held at 3.30-4.30pm, on March 13, 2004. The meeting will be held during the Trimurthy Day function at Hindu Temple, Old Farm Rd, Bridgewater, NJ. Details will be published on the TFAS Web.

**Nominating Committee:** V. Rajarao Bandaru (Chair), Chalikonda Ramakrishna, Dama Venkaiah.

## NRI SUPPORTS JANMABHOOMI PROJECTS IN A.P.




PRESENTED LIBERTYBELL TO
SRI NARA CHANDRABABU NAIDU C M
BY DAMU GEDALA IN INDIA

As Past President of Delaware Valley Telugu Association (Philadelphia, PA) and Past Joint Treasurer of Tana Foundation, Damodar Rao Gedala (Damu) completed 3 days of various Janmahboomi Projects during Nov. 2003 in his native place (Srikakulam). Specific highlights of his projects involved organizing a free medical camp in which 2672 patients were seen and treated with free medicine. Annadhanam was conducted for over 5000 poor people coming from rural villages. On the occasion of Chuduvula Pandugu and 5 year anniversary of the school being started up (Nov. 24th), free trophies were given to all the elementary school children as encouraged by our honorable Chief Minister. The CM acknowledged these projects and has said to continue this from an NRI perspective.

**TFAS congratulates Damu who is a Life Member of TFAS.**

తెలుగు జ్యోతి సంపాదకులు శ్రీ మూర్తి భావరాజుగారికి, సంపాదక వర్గానికి, తెలుగు కళాసమితి అధ్యక్షురాలు శ్రీమతి సత్యవేణిగారికి, మిగిలిన కార్యవర్గ సభ్యులకు:

ఫిబ్రవరి నెల తెలుగు జ్యోతిని రఘునాథ్‌గారి జ్ఞాపకార్థమై ప్రత్యేక సంచికగా ప్రచురించినందులకు మీకందరికీ నాకృతజ్ఞతలు. ఈ సంచికను కూర్చడానికి మీరందరూ పడిన శ్రమను ఊహించ గలను. రఘునాథ్‌గారు తెలుగు భాషను, సంస్కృతిని నిలబెట్టాలని, మన పిల్లలు, వారి పిల్లలు ఈ భాష, సంస్కృతులను నేర్చుకోవాలని చాల ఆరాట పడేవారు. తెలుగు జ్యోతి పత్రికను అన్ని సంవత్సరాలు నడపడానికి తనకున్న భాషాభిమానమే తప్ప వేరే స్వార్థ చింతన లేదు. ఎందరో శ్రేయోభిలాషులు, మిత్రులు రఘునాథ్‌గారిని గురించి మంచి మాటలు, కవితలు వ్రాశారు. రఘునాథ్‌గారు అవి చూడక పోయినా నేను, మా కుటుంబ సభ్యులు చూసి, చదివి, ఈ మనిషి ఇన్ని మనసులని కదిలించారా అని ఆనందించాము. పత్రికలో ఆయనను గురించి వ్యాసాలు, కవితలు వ్రాసిన మిత్రులందరికీ సహస్ర వందనాలు తెలుపుతూ,

-- ప్రభ, ఉష, శ్యాం & శ్రీనాథ్

# South Indian Specialties

*(Your One-Stop Specialty Store)*

*1655-260 Oak Tree Road (Shop Rite Complex), Edison, NJ 08820*

Phone: (732) 205-0261/0262, Website: www.sisshoping.com

Tue - Fri, 12 noon - 9 pm, Sat - Sun 11 am - 9 pm , Monday Closed

Snacks, Savories, Sweets, Religious Items, Gift Items, Classical Dance Jewelry, Traditional Clothing (Dhothis, Sarees & Pattu Pavadai). Speciality Cooking Aids, Madras Coffee, Festival Packages, Banana Leaves, Books & Magazines (Tamil, Telugu, Kannada, Malayalam), Spices, Condiments & Carnatic Music Accessories etc.

తెలుగువారికి అపురూపమైన, పూతరేకులు, కజ్జికాయలు, బొబ్బట్లు, అత్రిసాలు, నువ్వు, శనగ, కంది, కొబ్బరి, కరివేపాకు, నల్లకారా, పప్పుల, చట్నీ పొళ్లు, గోంగూర, మిరపపండు పచ్చళ్ళు, రుబ్బిన ఇడ్లీపిండి, జి.పుల్లారెడ్డి మిఠాయిలు ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన మీకు ప్రీతిపాత్రమైన, అవసరమైన వస్తువులతో అలరారు న్యూజెర్సీలో మొట్టమొదటి దక్షిణ భారత అంగడి.

*Come and experience the splendor of South India*

# GRAND OPENING

**Camcorder** · **Watches** · **Toys**

**Cell-Phone** · **Perfumes** · **Sumeet**

**DVD-VCR** · **Microwave** · **Ultra**

**220-VOLT APPLIANCES**

**CORAL** · **PEARL** · **JADE** · **GARNET**

**COSMETICS • ROTI-MAKER • WATCH-BATTERY • PHONE-CARDS**

## OAK TREE APPLIANCES

1655-250, Shop Rite Plaza, Oak Tree Road, Edison 08820

**Tel. : 732-767-9111/9116**

# మకర సంక్రాంతి ప్రత్యేకత

- చల్లా సత్యవతి

మకర సంక్రాంతి హిందువులకు ఉత్తమ పర్వదినం. ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుని రథయాత్రలో సంవత్సరంలోని పన్నెండు మాసములననుసరించి పన్నెండు సంక్రాంతులు కలుగుతాయని మన ప్రాచీన పంచాంగకర్తలు గుణించి, తెలియజేశారు. ఆదిత్యుడు ధనరాశి నుంచి మకర రాశిలో ప్రవేశించిన మాసముధనుర్మాసము. శ్రీకృష్ణుడు భగవద్గీతలో "మాసానాం మార్గశీర్షోహం" అని తెలియజేసిన మాసంలోనే మకర సంక్రాంతి వస్తుంది. అందువలననే ఈ సంక్రాంతికి ప్రాధాన్యత ఎక్కువ.

ఈ నెలరోజులు శ్రీమహావిష్ణువునకు ప్రీతికరమైనవి. అన్ని దేవాలయాలలోనూ సూర్యోదయానికి పూర్వంనుంచీ సుప్రభాత సేవలు, సహస్రనామార్చనలు, తిరుప్పావై పఠనం ప్రారంభమవుతాయి. అలంకార ప్రియులైన లక్ష్మీనారాయణుల విగ్రహాలను పట్టువస్త్రాలతోను, ఆభరణాలతోను శోభాయమానంగా అలంకరించి షోడశోపచారము లతో పూజిస్తారు. పులిహోర, దద్ధోజనం. చక్కెర పొంగలి మొదలైన పిండివంటలను స్వామికి నైవేద్యాలు పెట్టి భక్తజనులకు ప్రసాదాలను ఇస్తారు. తిరుపతి, గురువాయూరు, ఉడిపి వంటి పుణ్యక్షేత్రాలో జరిగే ఆరాధనలు మహావైభవంగా ఉంటాయి.

విల్లిపుత్తూరులోని రంగనాథాలయంలో ప్రతి నిత్యం పుష్పమాలాకైంకర్యంచేసే విష్ణుచిత్తుడా మహాభక్తుడు. అతనికుమార్తె గోదాదేవి బాల్యంనుండీ విష్ణువుని తన భర్తగా ప్రేమించి, పూజించేది. ఈ ధనుర్మాసం ముప్పది రోజులూ తన చెలికత్తెలతో కలసి కాత్యాయినీ వ్రతం ఆచరించింది. అంతేగాక ముప్పది పాశురాలతో స్వామిని కీర్తించేది. తమిళంలో వున్న ఈ తిరుప్పావైమిక్కిలి ప్రసిద్ధి అయినవి.

భోగి పండుగనాడు ఆమె అభీష్టం ఫలించి, శ్రీరంగనాథుని పొంది, వారిలో ఐక్యమయిందని అంటారు. ఆనాడు గోదా రంగనాథుని కళ్యాణం విష్ణాలయాలలో వైభవోపేతంగా జరుగుతుంది.

జగతికి ప్రాణాధారమై సర్వజాతులకు చైతన్యం, ఆరోగ్యం ప్రసాదించే సూర్యభగవానునికి ఈ సంక్రమణ దినాలలో చాలా ప్రాముఖ్యత ఉన్నది. భాస్కరుని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరమూర్తి, జగన్మిత్రునిగా కొనియాడుతారు. అంతేకాక రవికిరణాలను పితృదేవతలకు ప్రతీకలుగా భావించి, సంక్రమణం నాడు తమతమ పితృదేవతలను స్మరించుకొని, దానధర్మాలు చేసుకుంటారు.

శ్రీకృష్ణునికి సంబంధించిన చక్కటి కథ ఉన్నది. నందయశోదల ఇంట అల్లారు ముద్దుగా పెరుగుతూ, అందరి మన్ననలను పొందుతున్న గోపాలుని చూసి, దేవేంద్రుడు సహించలేక రాళ్లవర్షం కురిపించాడు. బాలకృష్ణుడు తన చిటికిన వ్రేలితో గోవర్ధన పర్వతాన్నెత్తి, గొడుగుగా పట్టి, గోవులను గోపాలురను రక్షించిన రోజుకూడా "భోగి' అని భావించి పండుగ చేసుకుంటున్నాము. ధనుర్మాసం నెల్లాళ్ళు బాలికలు తమ ముంగిట్లో ముగ్గుల మధ్య గొబ్బిళ్ళను పెట్టారు. గోపాలుని, గోవర్ధనగిరిని గోవులను తమ గొబ్బిళ్ళలోనే చూచుకొని ఆనందంగా పాటలు పాడి, నాట్యాలు చేసి చిట్టి చిట్టి చేతులతో నైవేద్యాలు పెట్టి, పంచుకుంటారు. ఇలాంటి ముచ్చటలు పల్లెటూళ్ళలో కన్నులపండుగగా వుండేవి.

"సంక్రాంతి వచ్చెను నేడు సందడి మీరంగా
ఇంటింట పండుగ తెచ్చె వేడుకలూరంగా
ముత్యాల ముగ్గులతో ముంగిలి నిండంగా
రత్నాల తోరణాల రంగులు మెరయంగా"

ఆంధ్రులకు సంక్రాంతి పెద్ద పండుగ. ప్రతియింట్లోను బంతి, చామంతి పూలు అందంగా స్వాగతాలు పల్కుతుంటాయి. పసుపురాసిన పచ్చని గడపలతో మామిడాకుల తోరణాలతో పరుగులెత్తి ఆడుకునే పిల్లలతో సందడిగా వుంటాయి. వ్యవసాయదారులు పచ్చగా పండిన తమ పొలాలను. బంగారు రాశుల వంటి ధాన్యాలను గర్వంగా చూసుకొని, సంవత్సరం పొడుగునా తాను పడ్డ కష్టనష్టాలను మరచి, పిల్లా పాపలతో తృప్తిగా గడిపే సమయమిదే. ప్రతి ఇంటి ఆడపడచులు ఈ సంక్రాంతి పండుగలకు పుట్టిళ్ళకు వచ్చి, తమకెంతో ప్రియమైన తలిదండ్రులతో, అక్కచెల్లెళ్ళతో ఆనందంగా గడుపుతారు.

మూడు పండుగలలోను మొదటిది భోగి. ఆనాడు ప్రొద్దున్నే చిరు చలి వుండగానే ఇంటిల్లపాది లేచి, తమ పెరట్లో భోగి మంటలేసుకోవడం ఆనవాయితీ. చిన్నా, పెద్దా అందరూ మంటచుట్టూ జేరి పరిహాసాలతో, నవ్వులతో చలికాగుతారు. ఆ తర్వాతనే తలంట్లూ, కొత్తబట్టలూ, పూజలూ విందు భోజనాలు చిన్న ఊళ్ళలో అయితే వీధుల్లో కూడా ముందు రోజు పిల్లలంతా పోగుచేసిన కర్రలు, పిడకలతో పెద్ద భోగి మంట వేస్తారు. ఈ రూపేణా ఏడాది పొడుగునా పేరుకున్న చెత్తా చెదారం అగ్ని దేవునికాహుతియై ఇళ్ళన్నీ చక్కగా శుభ్రపడతాయి.

"చిట్టీ చిట్టీ రేగి పళ్లు. చిట్టి తలపై భోగిపళ్లు
ముచ్చటగా ఈనాడు బాలల పండుగ చేయరే"

చిన్న బిడ్డలున్న ఇంట్లో స్త్రీలంతా జేరి ముచ్చటగా భోగి పళ్లేపేరంటం చేస్తారు. పిల్లలను కుర్చీలపై కూర్చుండబెట్టి ఎర్రటి రేగిపళ్ళలో రంగురంగుల పూలరేకులు, చిల్లర కాసులు కలిపి వారి తలలపై ముమ్మారు పోసి దిష్టితీస్తారు. తర్వాత హారతిచ్చి, అక్షంతలు వేసి దీవిస్తారు. ఇంటివారు వచ్చిన పేరంటాళ్లకు పసుపు కుంకుమలిచ్చి, పండూ తాంబూలాలతో సత్కరిస్తారు. ఇక్కడ అమెరికాలో కూడా ఉత్సాహవంతులైన వనితలు పిల్లలందరినీ ఒకఇంట్లో జేర్చి ఈ పేరంటంచేస్తున్నారు. కాని వాయనాలతో సరిపుచ్చక, చక్కటి పండుగ విందులు కూడా కలిసికట్టుగా ఏర్పాటు చేసుకోవడం విశేషం. ఇంకా కళాభిరుచిగల వారు రంగు రంగుల బొమ్మలను మెట్లపై క్రమపద్ధతిలో పేర్చి, బొమ్మల కొలువులు కూడా పెడ్తున్నారు. మన దేవీదేవతామూర్తులతోపాటు రకరకాల ఇతర బొమ్మలు, జంతువులు, పక్షులు కూడా ఈ కొలువులో చోటుచేసుకొంటాయి. ఈ కార్యక్రమం పిల్లలను కూడా ఆకర్షిస్తుంది. చిన్నారులు ఉత్సాహంతో పాల్గొని, తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తారు. కొలువు ప్రక్కగా చిన్నకొండలు, కోవెలలు వనాలు నిర్మించి ఆహూతులకు ఆనందాన్ని కలిగిస్తారు.

ఏదేశంలో వున్నా మన మహిళామణులు మన సాంప్రదాయాలను గౌరవిస్తూ చిరంజీవులకు కూడా మనపండుగలలోని అందాలను ఆనందాలను తెలియపు పరచటం ముదావహం.

సంక్రాంతినాడు ప్రతి యింటా కొత్తబియ్యం, బెల్లంవేసి తీయటి పొంగళ్లుచేసి, దేవునికి నివేదన చేసి, బంధుమిత్రులతో తృప్తిగా భుజిస్తారు. కూతుళ్లకు అల్లుళ్ళకు మనుమలకు కొత్తబట్టలు, బహుమతులు ఇచ్చి ఆనందిస్తారు.

మూడవపండుగ కనుమ. పశువులకు ముఖ్యమైనది. రైతన్నలు తమ పశువులను శుభ్రంగా కడిగి అలంకరించి చక్కటి మేతవేసి, ఆనాటికి విశ్రాంతి నిస్తారు. గోమాతలకు పసుపు, కుంకుమపెట్టి అరటిపళ్ళు అందిస్తారు. పిల్లలు తమ బుజ్జి దూడలకు ఘల్లుఘల్లుమనే మువ్వలు కట్టి వాటితో పరుగులు పెడ్తూ ఆడుకుంటారు. ఇలాంటి సుందరదృశ్యాలను సినిమాలలోను కథలలోను, చూసి మనం ఆనందించగలము. అమెరికాలో తెలుగువారు ప్రతి సంవత్సరం పలుచోట్ల సమావేశమై సంక్రాంతి పండుగను బ్రహ్మాండంగా జరుపుకుంటున్నారు. చిన్నారులు కష్టపడి నేర్చుకున్న తెలుగుపాటలు పద్యాలు పాడి మనలనందరినీ సంతోషపెడ్తున్నారు.

ఈ సంక్రాంతి సందర్భంలో అందరికీ శుభాకాంక్షలు. ❑

# GROVE DENTAL CARE

Cosmetic & Family Dentistry

**DR.SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

We Speak TELUGU

*FILLINGS *ROOT CANAL * FLOURIDE TREATMENT
*ROOT PLANING *WHITE FILLINGS *EXTRACTIONS
*CROWNS & BRIDGES *DENTURES *PARTIALS
*LAMINATES *WHITENING *BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are continently located in the heart of Edsion, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# మెఱుపులు : కథ అల్లడం

- వేమూరి రామనాథం

ఈమధ్య "రామాయణ స్మృతులు" కావ్యం వ్రాసే సందర్భంలో, నాకు ఆదికవి వాల్మీకి కూర్చిన మహేతి హాసంలో కథా కథన కౌశల్యం గూర్చి విశదంగా తెలిసికొనే అవకాశం తటస్థించింది, కాదు ఆవశ్యకత కలిగింది, కాదు అదృష్టం లభించింది. కథ అల్లటం పద్యంలోని ఛందోక్లిష్టత లేకపోవడమే కాదు; ఆ అల్లికలో సొగసు ఉండాలి. "ఆ: ఇదంతా కథగా ఉంది" అన్న సామెతలోని పరిమిత-అర్థం ఇది "జరుగునట్లు కాక" అనూహ్యంగా ఉన్నది అని, అంతేకాని కథను చుల్కన చేయటం కాదు. నిజానికి ఆ సూక్తి "ఇందులో" ఎంత ప్రశంసనీయమైన "అల్లిక" ఉన్నది అని.

ఈ వ్యాసానికి నేపధ్యంగా ఒక్క సన్నివేశం మాత్రం తీసికొంటాను - అందఱకు తెలిసినదే : కైక కోరిక మీద, దశరధుని ఒప్పుదలమీద, రాముడు అడవికి పోవటం.

ప్రప్రధమంగా, రామునికి యువరాజ పట్టాభిషేకం చేసేందుకు ముహూర్తం ఎలా పెట్టబడింది? మామూలుగా ఇక్ష్వాకు వంశ సంప్రదాయంగా ఇలాంటి సత్కార్యాలకు ముహూర్తం మహర్షి వసిష్ఠుడు నిర్ణయించేవాడు. కాని యీ ఒక్క సందర్భంలో మాత్రం దశరధుడు తనంత తానే చేయ పూనుకొన్నాడు. కారణం ఎలా చెప్పబడిందంటే, తాను ముదుసలి అయినానని, రాముని యువరాజుగా తాను కళ్ళారా చూడవలెనన్న మోహం ఉన్నదని. ఆయనకు కల్గిన తత్తర ఎంత అకస్మాత్తు అయినదో మరొక చిన్న విషయంలోనే స్పష్టమవుతుంది. ఆ సమయంలో తన నలుగురు కుమారులలో ఇద్దరు ఊరిలో లేనే లేరు! ఈ నిర్ణయానికి దశరధునిలో గడ్డకట్టి యున్న రామప్రీతి ఎంతగా కారణమో తెలియపరిచారు వాల్మీకి. కథ అలా మొదలయింది.

ఇక రామునిమీద కన్న తల్లి కన్న ఎక్కువగా మక్కువ చూపిస్తూ వచ్చిన కైకకు మనో వైకల్యం, ఊహావైపరీత్యం కలిగినందుకు తగిన కారణం అల్లవలసియుంది. ఉత్తమ శ్రేణికి చెందిన మహారాజు భార్య అంత తేలికగా రాముని అదృష్టం మీద అసూయ చెందింది అనటం, సులభమైన కథనమార్గం కాదు. అందువలననే ఆమెకొక దాసిని సృష్టించి, ఆ దాసి (మంధర) తనకు ఎసరు పెట్టింది అని కథ అల్లబడింది. పైగా దానిని ప్రేరేపించిన కారణం ప్రకృతి సిద్ధమైనదిగా చిత్రింపబడింది. మహారాజ మాత యొక్క దాసిగా ఉండవలెనన్న కోరిక తనను పీడించి, కైకకు లేనిపోని దుశ్చింత కల్గజేసింది. సులభంగా మనస్సు 180 డిగ్రీలుగా కైక మార్చుకోవటానికి మంధర యొక్క అతి విపరీత ప్రేరణ కల్పించబడింది. తాను కైకకు "అరణం"గా వచ్చిన దాసిగదా, ఆమె బాగోగులను చూస్తూ ఉండటానికి కైక తలితండ్రులు పంపిన వ్యక్తి. క్రమంగా కైక మనస్సు విరిగింది, వికలమయింది. ఈ విధంగా అంతరంగల వ్యక్తి యొక్క చెడు బోధ మూలకారణంగానూ, ఉత్తరమురాలి మనస్సు కూడా క్రమంగా సహవాసదోషం వలన క్రిందకు దిగినదని కల్పించబడింది.

కైక తెలివి తక్కువతనం మరింతగా ఉద్ఘాటించటానికి ఇంకొక కల్పన చేయబడింది. కైక ఊహ ఎలా ఉన్నా, తన కొడుకుకు యువరాజ్యాభిషేకం కావాలని తానెంతగా మోజుపడినా, అది అంగీకరించి, స్వీకరించ వలసినవాడు తన కుమారుడు భరతుడుగదా, వానిని అడిగే అవకాశం లేకుండా భరతుని మేనమామ యింటికి పంపాడు వాల్మీకి. ఈ దురంతం అంతా అయిన పిదపగాని అతడు తిరిగిరాడు. భరతుడే ఆ ఉదయం అయోధ్యలో ఉండి ఉంటే, అతని మనస్సు తెలిసికొనకుండా కైక అలా మూర్ఖంగా పట్టుపట్టటానికి అవకాశం ఉండేదికాదు. చివరకు, మంధర మాట విందునా, లేక కొడుకు భరతుని మాట విందునా, అన్న అంతర్మధనలలో కైక చిక్కుకొని ఉండేది. ఫలితం తొంబదితొమ్మిది పాళ్ళు భరతుని దృక్పధమే జయించి యుండేది. ఇక కైక కథ జరిగేది కాదు.

భరతుని తన మేనమామ యింటికి పంపటంలో మఱొక పరమార్థం ఉంది. తనతోపాటు శత్రుఘ్నుడు కూడ వెళ్ళినట్లు కథ అల్లాడు. ఈ విధంగా దశరధుడు బ్రదికియున్నప్పుడు నలుగురిలో ఏ ఒక్క కుమారుడైనా దగ్గఱ లేనప్పుడు మరణిస్తాడు అని. కైక పుణ్యమా అని రాముడు వనానికి వెళ్ళాడు; వానితో లక్ష్మణుడు, తోకలాగా పయనమైనాడు. ఇక మిగిలిన యిద్దఱు పుత్రులను ఏదో విధంగా దశరధుని పరిసరంనుండి తప్పించవలసిన అవసరం ఉంది. "టూ బర్డ్స్ ఎట్ వన్ షాట్" !!

ఇక దశరధుని పాత్ర చూతాం. గొప్ప వీరుడు, చాలయేండ్లు ఘనంగా పరిపాలన సాగించాడు. రాజరీతి, ప్రజాక్షేమం మనసులో జీర్ణించుకు పోయినవాడు, ఒక్కసారిగా గుండె పగిలినట్లయింది, కైక కోరికతో. తన బ్రదుకుకే ప్రాణవాయువు వంటి రామునికి అపాయకరమైన వరాలు తన భార్య యాచించింది సరే, విషయం రజనీతి, రాజ్య నిర్వహణ భారం మొదలయిన ప్రజా సంబంధమైనది గదా, ఆ కారణంగా దశరధుడు, చక్రవర్తిగా, భర్తగాకానీ కైక కోర్కెలు అసమ్మతికి అర్హములని నిర్ణయించవచ్చును గదా! దీనికి ఎదురుగా, రఘువంశులు మాట దాటరన్న సూత్రం వక్కాణించ బడింది. హరిశ్చంద్రునిలాగా, తమరు ఇచ్చిన మాట దాటరు. మమత కన్నమాట ఎక్కువ ఆరాధ్యగుణం. ఈ కారణంగా తమ వంశపు సత్య

వాక్పరిపాలన కారణంగా దశరధుడు తన మాట తప్పడు.

కధన సందర్భంలో మనం గమనింప వలసిన మఱొక ఉదంతం ఉంది. ''కైక యొక్క క్రోధ లోభ మోహ మదమాత్సర్యముల పుణ్యమా యని, సీత ఆభరణములన్నీ అయోధ్యలోనే వనవాస ప్రయాణారంభంలో ఒలుచబడినాయి. ఇందులో ఏదో అమంగళ ధ్వని యిమిడి యుంది, వాల్మీకి కధన పధంలో. (తరువాతి కధ తెలిసిన మనందఱకు ఇది వివరించవలసిన అవసరం లేదు.) కాని సుమంగళిగా ఉన్న స్త్రీకి తన నగలు ఉండవలసిన అవసరం, విశ్వాసరీత్యా, ఉన్నది. ఇది గ్రహించిన వాల్మీకి, ఆ ఆభరణ రాహిత్యం - తన లంకావాసంలాగా - తాత్కాలికమే అన్న యుక్తిని పన్నదలిచాడు. త్రోవలో అత్రి మహాముని ఆశ్రమానికి రామ లక్ష్మణ సీతలు వెడతారు. అక్కడ అత్రి భార్య అనసూయ, సుమంగళి నగలు రాలినట్లు ఉండకూడదని సూచిస్తూ, సీతకు కొన్ని నగలు ఇస్తుంది. అవి ధరించు కొనవచ్చునని ముని దంపతులు వక్కాణిస్తారు. అవి అయోధ్య రాజ భండారంలోనివి కాదు గదా అన్న ధైర్యం సీతకు కలుగుతుంది.

ఈ నగల కధ యింతటితో - ఏదో ఆడువారి నమ్మకమున్న స్ఫురణతో- ముగియ లేదు. నగలు లేకుండా అయోధ్యను వీడవలసిన సీతకు నగల సార్ధక్యం అత్యుత్తమ రీతిని అల్లాడు వాల్మీకి. రావణుడు తనను దొంగలించి పోయే ప్రయాణ సమయంలో విమానం నుండి సీత తన నగలను క్రింద పడవేస్తుంది. ఈనగల దారిని బట్టి రామలక్ష్మణులకు సీత ఎటుపోయి ఉంటుందో కొంతగా గుర్తు పట్టటానికి అవకాశం కలిగింది. అవి అలా గుర్తు ఈయ గల్గునేమో, అన్న ఊహ సీతలో కలిగించాడు వాల్మీకి. చూచారా ఆలోచనలో రచనలో వాల్మీకి ప్రదర్శించిన నైపుణ్యం! ఈ కారణంగా తన నిర్ణయంలో గల బాగోగులు ఇతరులతో సంప్రదించే అవకాశానికి తావు లేకుండా చేశాడు వాల్మీకి.

ఇక సీత కధ.

రామునితో వనానికి వస్తానంటే, రాముడు వద్దు అంటాడు. భర్త మాటగదా అని అదే పాటించి ఉంటే, సీతకు తరువాతి ఇక్కట్లు వచ్చేవి కాదు (ఏమో). ఆ సందర్భంలో సీత భర్తతోగట్టిగా వాదిస్తుంది. నీవు భర్తవు, అనగా భార్యను భరించ గలచాడవు, నన్ను వెంట తీసికొని వెళ్ళక పోతే వా తండ్రి జనక మహారాజు నిన్ను గురించి ఎలా తలపోస్తాడు! నీవు స్త్రీ అంత అబలుడవా!

ఈ విధంగా ఎదురు చెప్పి, రాముని అంగీకారం పొంది వనానికి వెళ్ళింది సీత. భర్తను విడిచి యుండనిదిగా కీర్తి చెందింది. తన వనవాసం ముందు కధకు అవసరంగదా.

తన తరువాతి దురదృష్టమీ విధంగా తానే తలకు తెచ్చుకొన్నట్లు చూపాడు వాల్మీకి. ఈ ''స్వకారణత్వం'' ఇంతతో పోలేదు. మాయ లేడి కేక విన్నప్పుడు రాముని సహాయంకోసం సీత లక్ష్మణుని పంపేప్పుడు కూడ, ఎన్నోవిధాల మఱిదిని దూషిస్తూ మాట్లాడుతుంది. ఆమె అసభ్య ఘోషణ భరించలేక లక్ష్మణుడు ఆమెను ఒంటరిగా విడచి వెడతాడు. తరువాత కధ మనకు తెలిసినదే గదా.

ఇది కేవలం కుతూహల జనకమైన కధ మాత్రమే కాదు. మన సారస్వతానికి ప్రధాన ధ్యేయంగా మన పూర్వికులు తలపోసిన నీతి సందేశం ఇందులో ఇమిడి యున్నది. ముందు ఏమి జరుగనున్నా, మాట తప్పరాదని దశరధుని పాత్ర చిత్రణ స్ఫురింప జేస్తుంది. ఎంత ఉదాత్తమైన మనసైనా చెడు బోధనకు లొంగ గలదన్నట్లు కైక పాత్రను దిద్దబడింది. ''సీతాయా శ్చరితం మహత్'' అని వాల్మీకియే నిర్ణయించిన సీత యొక్క మహత్యం వివిధ రీతులుగా ఇక్కడ గోచరమవుతుఅంది.

ఈ ''రామాయణా''నికి ''పౌలస్త్యవధం'' అన్న నామం కూడ ధ్వనించిన వాల్మీకి ఆ పౌలస్తుని నీడ - అతడు భౌతికంగా ఈ కధా భాగంలో రాకుండానే-స్ఫురింప జేశాడు. ఎవరూ కలలోనైనా తలచని వనవాసం సీతారాములకి కలిగించి. లోభం ఎంత దారుణ ఘాతం కలిగిస్తుందో , షడ్శత్రువులలో దానికెంత ప్రధాన్యం ఉన్నదో ఈ సన్నివేశంలోవి కైక తెలియ పరుస్తుంది. తండ్రి యిచ్చిన మాటనుతప్పని పుత్ర విధేయతకు వజ్రంలా రాముడు మెఱుస్తూనే ఉంటాడీ కధా భాగంలో.

ఈవిధంగా రామాయణ దీర్ఘ కధాసూచనల నెన్నో ఈ కధా భాగంలో అతి నిపుణంగా వాల్మీకి నింపాడు, వాచ్యంగా కాదు, మన అవగాహనశక్తికి.

కధా రచనా శిల్పానికిసంబంధించిన మఱొక అంశం ఉంది. ఇంత రామాయణేతి హాస హృదయం, ఒక్క ఉదయం, ఒక్క రంగంలో, నలుగురైదుగురు పాత్రలతో అతి క్లుప్త రీతిని వాల్మీకి కుదించ గలిగాడు. నిజానికి దీనిలో కధా కధనంతో పాటు నాటకత్వ- ఉత్కృష్టత కూడ పెనవేసి కొన్నది.

మనకు చిన్న నాటినుండి తెలిసిన రామాయణ కధను సృష్టించటంలో ఇంత శిల్పం ప్రతిబింబిత మవుతుందని మనం సాధారణంగా గమనించము. ఈ వ్యాసం కధా రచయితలకు ప్రత్యేకంగా ప్రస్తుత మవుతుందని అనుకుంటాను.

కధ అల్లటం తేలిక విషయం కాదు, ఛందస్సు లేదుగదా అని. నేను ఇంతకు ముందు వ్రాసిన ''తెలుగు జ్యోతి'' వ్యాసాలు - నన్నయ కధన యుక్తి , (డిశెంబరు 1998-జనవరి 1999), ''పెద్దన ఎత్తుగడ'' (జూన్-జూలై 1999) సమయము, ఉత్సాహము, ఉన్నవారు చదవండి, అని నా మనవి. ....

# న్యూజెర్సీ - ఆంధ్రప్రదేశ్ సారస్వత సేతువు

- ఆచార్య ఖండేహాల్ వేంకటరావు

వేమూరి చంద్రావతీ రామనాథం ఛారిటబుల్ ట్రస్టు సాహిత్య కార్యక్రమాలు గత అయిదారు సంవత్సరాలుగా జరుగుచున్న విధంగా ఈ సంవత్సరం కూడ ఫిబ్రవరి మార్చి మాసములలో విశాఖపట్టణం, హైదరాబాదుల నగరాలలో జరిగినవి.

ఫిబ్రవరి మొదటివారం విశాఖపట్టణంలో జరిగిన కార్యక్రమాలు, ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు విభాగము, విశాఖ సాహితి, ప్రసన్న భారతి సంస్థల సహకారముతో నిర్వహించబడినవి. ఈ కార్యక్రమములందు పాల్గొనినవారిలో శ్రీ కొండేపూడి సుబ్బారావు, ఆచార్య శ్రీమతి మలయవాసిని, డాక్టరు వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, డాక్టరు గణపతిరాజు అచ్యుతరామరాజు, ఆచార్య బాలమోహనదాసు ప్రధానపాత్ర నిర్వహించిరి. కవిసమ్మేళనముతోపాటు, శ్రీవేమూరి వేంకట రామనాథంగారి కావ్యత్రయిపై స్వాతంత్రసిద్ధి, నందనము, రామాయణ స్మృతులు - సాహిత్య సదస్సు జరిగినది. పైన పేర్కొనిన వారు ఒక్కొక్క కావ్యముపై ప్రసంగించిరి. ఈ కార్యక్రమము లన్నిటిని కడు నైపుణ్యముతో విజయవంతంగా నిర్వహించిన ఘనత తొంబదేండ్ల వృద్ధ యువకుడు శ్రీ కొండేపూడి సుబ్బారావుగారిది.

విశాఖ సాహితి, ప్రసన్నభారతి సంయుక్తంగా "మహాకవి" అను బిరుదును శ్రీవేమూరి వేంకట రామనాథం గారికి ప్రదానము చేయుట విశాఖలో జరిగిన సాహితీ కార్యక్రమాలకు మకుటాయమాన మనవచ్చును.

ఈ సంవత్సరం హైదరాబాదులో జరిగిన ట్రస్టు సాహిత్యకార్యక్రమాలలో ముఖ్యమైనవి గ్రంథావిష్కరణ సభలు. మార్చినెల చివరివారంలో ఆదివారం 23తేది సాయంత్రం వేమూరి రామనాథం గారి ఐతిహాసిక ఖండకావ్యం రామాయణ స్మృతులుపై శ్రీరంగావజ్జల మురళీధరరావు గారు రచించిన "రమ్యమైన దివ్యకావ్యము' ' అను సమీక్షా గ్రంథమును పద్మభూషణ్, రాజ్యసభసభ్యులు, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, ఆచార్య సి.నారాయణరెడ్డిగారు ఆవిష్కరించిరి. ఈ సందర్భములో ఆయన రామాయణ స్మృతులు రచయిత వేమూరి రామనాథం గారి కవితా ప్రతిభను కొనియాడుచు, అటువంటి విశిష్ట గ్రంథమునకు సుదీర్ఘమైన సమీక్షను రచించిన శ్రీరంగావజ్జల మురళీధరరావు గారి కృషిని అభినందించారు.

శ్రీ మురళీధరరావు గారు రామాయణ స్మృతులు గ్రంథమును మూడు కోణముల - శిల్పము, పాత్రపోషణ, కావ్యవైభవము - నుండి విశ్లేషించి సమీక్షించారు. ఈ సమీక్షా గ్రంథమునకు ఆముఖం వ్రాసిన ఆచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, శ్రీరంగావజ్జల మురళీధరరావు గారికి సంస్కృతంలోగల కూలంకష ప్రజ్ఞను, ఆంధ్రసాహిత్యంలో గల అపార పాండిత్యాన్ని ప్రశంసించారు.

ఆనాటి గ్రంథావిష్కరణ సభలో మురళీధరరావు గారి సమీక్షా గ్రంథముపై ప్రసంగించిన మరొకరు ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజి డీన్ ఆఫ్ ఆర్ట్స్ యస్వీ రామారావుగారు "రామాయణ స్మృతులు"లోని వివిధాంశాలను మురళీధరరావుగారు సమీక్షించిన తీరును సోదాహరణముగా వివరిస్తూ సమీక్షా గ్రంథరచయితను అభినందించారు. తరవాత మురళీధరరావుగారు చేసిన స్పందన ప్రసంగంలో "రామాయణ స్మృతులు" వైశిష్ట్యమును ప్రస్తావించి, ఈ గ్రంథముపై సుదీర్ఘ సమీక్ష వ్రాయుటకు తామెట్లు ప్రేరేపింబడింది వివరించారు.

మరుసటిదినము మార్చి 24తేది సాయంత్రం శంకరమఠంలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో ఆచార్య మేడిచర్ల గోపాలకృష్ణమూర్తి శాస్త్రిగారు (విజయవాడ ఓరియంటల్ కళాశాల రిటైర్ట్ ప్రిన్సిపాల్) "కాళిదాసు - ఋతువర్ణన" అను విషయముపై ప్రసంగించారు. సంస్కృత కావ్యాలలో వర్ణనలకున్న ప్రాముఖ్యాన్ని ఉగ్గడిస్తూ, కాళిదాస కృతులలోని ఋతువర్ణన సౌరభములను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమమునకు ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత అకాడమి డైరెక్టర్ ఆచార్య కె.కమల గారు అధ్యక్షత వహించి సభకు నిండుతనము చేకూర్చారు.

శ్రీగోపాలకృష్ణమూర్తి శాస్త్రిగారి ప్రసంగం తరువాత శ్రీచల్లారాం విశ్వనాథంగారు "భగవంతుడు - సృష్టి" అను విషయంపై సుదీర్ఘప్రసగం చేశారు. అనంతరం శ్రీనైషధం ప్రభాకరరావు గారు వేదమంత్రములను (చతుర్వేదములలోని కొన్ని భాగములను) స్వరయుక్తంగా, ఘన,జటలతో గానము చేసి సభికులను రంజింపచేసి వీనులవిందు కలిగించారు. వేదపఠన కార్యక్రమము ఆనాటి సాహిత్యసభకు తలమానికమని చెప్పవచ్చును. ఈ పఠనలో శ్రీనైషధంకుగల సహజప్రజ్ఞను అందరు అభినందించారు.

హైదరాబాదులో ట్రస్టు నిర్వహించిన సాహిత్య కార్యక్రమాలలో చివరిది ఆచార్య యస్వీరామారావు గారు సంకలనం చేసిన "కావ్యత్రయ సమీక్ష" అను గ్రంథము ఆవిష్కరింపబడుట. అధికార భాషాసంఘ పూర్వాధ్యక్షులు ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావుగారు అధ్యక్షత వహించగా, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, ఆచార్యజి.వి. సుబ్రహ్మణ్యంగారు ముఖ్యఅతిధిగా విచ్చేసి, గ్రంథావిష్కరణ చేసారు.

కావ్యత్రయ సమీక్షా గ్రంథము, వేమూరి రామనాథం గారి మూడు కావ్యములుపై - స్వాతంత్ర్య సిద్ధి, నందనము, రామాయణ స్మృతులు - వ్రాయబడిన సమీక్షా వ్యాసముల సంపుటి సమీక్షా వ్యాసములు వ్రాసినవారిలో ప్రసిద్ధ శతావధానులు అధికారభాషా సంఘాధ్యక్షులుగా ఇటీవల విరమించిన బ్రహ్మశ్రీ డాక్టరు మాడుగుల నాగఫణిశర్మ, ఆచార్య శ్రీమతి కోలవెన్ను మలయవాసిని, ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, డాక్టరు కె.డి.యస్.శాస్త్రి, డాక్టరు జి.యస్.భాస్కరరావు, శ్రీకొండేపూడి సుబ్బారావు, ఆచార్య ఖరిడేహాల్ వేంకటరావు, ఆచార్య యస్వీరామారావు, ఆచార్య మేడిచర్ల గోపాలకృష్ణమూర్తి శాస్త్రి.

సమీక్షా గ్రంథావిష్కరణ సభకు అధ్యక్షత వహించిన కొత్తపల్లి వీరభద్రరావు గారు వేమూరి రామనాథంగారితో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విద్యార్థి దశనుండి తమకున్న సాన్నిహిత్యాన్ని ప్రస్తావిస్తూ రామనాథంగారి బహుముఖ రచనా వైశిష్ట్యమును మెచ్చుకొనుచు ప్రసంగించారు.

సమీక్షా గ్రంథము నావిష్కరించిన ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు రామనాథంగారి కవితా ప్రతిభను, అమెరికావాసులై ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో వారి సతీమణి స్మృతిచిహ్నంగా ఒక ట్రస్టు నెలకొల్పి, ప్రతియేటా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, తెలుగు సాహిత్యానికి ఆయన చేస్తూన్న సేవను ప్రశంసించారు. 2002 సంవత్సరమున తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కార గ్రహీతలలో వేమూరి రామనాథంగారు ఒకరని ఆచార్య సుబ్రహ్మణ్యంగారు సభాసదులకు గుర్తుచేస్తూ, ప్రతిభాపురస్కార ప్రదానం జరిగిన నాటికి రామనాథం గారుభారతదేశం (హైదరాబాదు) రాలేకపోయిన కారణంగా, ఆనాటి సమీక్షా గ్రంథావిష్కరణ సభలో తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారమును రామనాథంగారికి ప్రదానం చేసి శాలువా కప్పిరి.

ప్రతి సంవత్సరం జరుపుచున్నట్లుగా యువ కళాకారులకు సంగీత పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానము చేసిరి, హైదరాబాదులో జరిగిన మూడు సాహిత్య కార్యక్రమాల అనంతరం శాస్త్రీయ సంగీత కచేరీలు, శ్రీఎమ్.సుబ్రహ్మణ్యం (మృదంగవిద్వాన్) నేతృత్వంలో నిర్వహించబడెను. ❑


A passion is forever
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fant
DIAMOND GIA GRADUATE
SONA
JEWELLERS
22 kt Gold Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com

## అఖండ స్వప్నధార...!

నేనిపూట మా చేతులే మా గొంతుకల్ని బిగించడం చూశాను
ఈ జీవితానికి తగిలిన చెంపదెబ్బ, బ్రతుకునుంచి మమ్మల్ని అర్థాంతరంగా
ముగింప జేసింది.
జాతులగురించి, నాగరికతల గురించి, నిర్దయగా అమ్ముడుపోతున్న
యవ్వనాలగురించి
స్వాతంత్ర్యం తెచ్చుకొన్న ఆలోచనలు, చలవ గదుల్లో చర్చించుకొంటున్నాయి.
ఎవరన్నారో తెలియదుగానీ...నిజ్జంగానే, రామ్‌తేరిగంగా మైలీ హోగయీ
అప్పుడెప్పుడో ఈ దేశపు మట్టికోసం, మనిషికోసం పోరాటం జరిగిందట.
నా తల్లిని అర్ధరాత్రి విముక్తురాల్ని చేసి మాకిచ్చారు.
మా నయనాలు చెమ్మగిల్లితే వాటిని ఆనంద బాష్పాలన్నారు.
మా కలల విత్తనాలు చల్లిన ఈ దేశంమీద, బోలెడంత సమానత్వం పండింది.
జీవన్మరణ సందిగ్ధంలో కొట్టుకొని, కొట్టుకొని
జీవితపుస్తకంలోంచి ఏ పేజీ తెరచి చూసినా ఏముంది?
వెక్కిళ్ళు వస్తున్న అమ్మలు, బ్రతికుండగానే నిప్పుల్లో పడ్డ చెల్లెళ్ళు
మీరు ఆలోచిస్తే అర్థంకానిదేముంది కానీ...
మీ నగరాల్లో వెల్గుతున్న దీపాలకాంతి మా హృదయాల్లో వుందా?
చేతులు తెగుతాయని చిన్నప్పుడు, అమ్మ కత్తిచేతికివ్వకుండానే లాగేసుకొంది.
ఇప్పుడు జీవితాలు తెగిపోయిన దానికి జవాబుదారి ఎవరు?
హోరెత్తే సముద్రం ముందు కూర్చుని మా బ్రతుకు కథని చెప్తే సముద్రం నవ్వింది
చెప్పలేం...ఇకముందు బ్రతుకుని మరో బ్రతుక్కి తాకట్టుపెట్టాల్సి రావొచ్చు.
ఈ హృదయానికి, రక్తానికి కన్నీళ్ళకు గల సంబంధాల్ని తెంచి
సంస్కృతికి, సమాజానికి, సిద్ధాంతానికి ఒక మాటగా యివ్వాల్సి రావొచ్చు.
ఈ హృదయానికి, రక్తానికి కన్నీళ్ళకు గల సంబంధాల్ని తెంచి
సంస్కృతికి, సమాజానికి, సిద్ధాంతానికి ఒకమాటగా ఇవ్వాల్సి రావచ్చు.
ఏదైనా జరగొచ్చు చెప్పలేం...
మిత్రుడు ముందే చెప్పాడు కదా.. చావుకూడా పెళ్ళిలాంటిదేనని...
మా కడుపు కోతని కవిత్వీకరించి
మా కలల్ని ముఖమల్ దుప్పట్లో చుట్టి
మా కన్నీళ్ళని కంప్యూటర్ ఫ్లాపీల్లో భద్రపరుస్తున్నారు...
ఎంత ఎదిగిందీ విజ్ఞానం..
మమ్మల్ని దారుణంగా చీల్చేసిన అరబ్బు వీసాలకున్న శక్తి
మా తల్లి పేగులకు లేకపోయింది.
మా కళ్ళలోంచి ఇప్పుడు రాల్తున్నది మీ వీర్యపు చుక్కలేకదా...
మీకూ, మీరు గీసిన లక్ష్మణరేఖలకు మేం బానిసలమైపోతున్నాం
మమ్మల్ని బంధించిన పరదాత ఉప్పెనలా ముంచేస్తున్నాకూడా
హృదయంమీంచి తుడుచుకుపోతున్నా...ఆనందపు రేఖని కాపాడుకోలేకపోతున్నాం..
సంస్కృతికి, సంస్కరణకి మధ్య లోతెంతటిదో కనిపెట్టలేని వాళ్లంకదా...
ఈ స్థితిలో
హత్యాపూర్వయ్యాకైనా, హతురాలిపేరు కన్పించదు.
ఎందుకైనా మంచిది... ముందే మరణం ముగింటకెళ్ళి
మరణించిన ఆకాశాన్ని ముద్దాడాలని వుంది...
ఇంత జరిగాక కూడా ఓ కోరిక మిగిలేవుంది
ఇప్పుడు మా చూపుడువేళ్ళకు స్వేచ్ఛను తొడిగి శాసించాలనివుంది...

-దోర్నాదుల సుబ్బమ్మ

## భారతావని

హిమ పర్వతశ్రేణి ఉత్తరాన అండగా
హిందు మహాసముద్రం దక్షిణాన ఉండగా

త్రిమూర్తుల దీవెనలు సింధు, గంగ, బ్రహ్మపుత్రలుగా
చతుర్వేదములనే నోచుకున్న భారతమాత పుత్రులుగా

ఉన్నత సంస్కృతీ వారసులు ఏక జాతీయులే
ఉత్తరాన, దక్షిణాన ఉన్నది భారతీయులే

ఆర్యులని ద్రవిడులని వేరుచేసి
కుల భాష భేదాలను పెంపుచేసి

ఆలయాలు, విశ్వవిద్యాలయాలు కూల్చి
భరతుని దేశాన్ని భాగాలుగా పంచి

కత్తికటారులతో, కర్కశంతో దశశతాల
దారుణ కాండను సాగిస్తూ

తుపాకులతో, తెల్లతోలున దాచిన మలిన
మర్మాలతో మానని గాయం చేసి వెళ్ళినా

ఎంతకాలం ఆక్రమణదారుల ఆరడి
మరెంతకాలం స్వీయ విధ్వంసనా సరళి

అహింస, సర్వాదరణ అతిప్రియం అయినా
అసమర్థత, కర్మత్యాగం జాతికి కళంకాలు కావా

-రమ్య

---

## విలాపమో? విలాసమో?

* అంతంలేని ఈ శోధనలో -
అవిరామపు ఈ సాధనలో -
అంతరాత్మకు అందని అగాధపు లోతుల్లోంచి ఎక్కడో రోదన-
అంతరంగాన్ని ఆటుపోటులకెర చేస్తూన్న వేదన-ఆవేదన!
అది అర్థంలేని నా భావనో..?
తెలియని నా పాపాల తాలూకు విలాసమో...?
తెలిసినా ఆ దేవుడి శాపాల లీలా విలాసమో...?

* ఆకాశంలో అసంఖ్యాకమైన తారల్ను చూసి, మనసుపడి,
మరిన్ని తారలు కావాలని మథనపడతాను-

ఇహలోకపుటమేయ సంపదల్నూ, ఐశ్యర్యాల్నూ ఇంకా, ఇంకా కావాలని ఆరాటపడతాను-

అయినా, 'ఆమె' నాకు లభ్యమైన పక్షంలో ఈ అనంత భూభాగంలో ఓ మారుమూలతో సంతృప్తి పడగలను. అంతేకాదు, మహదానాందాన్ని అందుకో గలను".

మూలం : రవీంద్రనాథ్ ఠాగోర్

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified pediatrician and Associate professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents as well as advice on location

*Dedicated & Experienced Associates*

**Dr. LOVELY MATHEW,**
**Dr. SONIA VASHI,**
**Dr. VIJAYA NIMMA,**
**Dr. SHARADA GOUDA**

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD: | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |
| SOMERSET: | SOMERSET MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care insurance Plans*
*Two Fully Modernized offices with State Of Art Diagnostic Equipment and Computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway Office Only)*
*Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages.*



''సర్వేంద్రియాణాం నయనం ప్రదానం''

# BAYSHORE OPHTHALMOLOGY

**SUREKHA COLLUR, MD, FRCS**
Board certified ophthalmologist

**Fellowship trained in Glaucoma**

- **Comprehensive eye exams**
- **Cataract surgery; small incision, no stitch surgery**
- **Glaucoma surgery**
- **Laser surgery**
- **Eyelid surgery**
- **Diabetic eye exams**
- **Contact lenses and**
- **Onsite optical shop**

Most insurance plans accepted

Evening hours and Saturdays available

<u>Appointments available at two locations:</u>

721 North Beers Street
Holmdel, NJ 07733
**(732) 264-6464**

620 Shrewsbury Ave
Tinton Falls, NJ 07701
**(732) 842-2288**

**Pediatric and Adolescent Care Associates**

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

**Attending Pediatrician at:**

Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

## ప తా కం

-చంద్రుపట్ల తిరుపతిరెడ్డి

ఎగురుతోంది
ఎగురుతోంది
ఎగురుతోంది పతాకం...
చుక్కలతో చారలతో
రమ్యమైన రంగులతో
ఆకసాన ఉవ్వెత్తున
గాలిలోన రెపరెపమని
ఎగురుతోంది పతాకం...
స్వాతంత్ర్యం సమభావం
మనధ్యేయం అనిచాటగ
ఎగురుతోంది పతాకం

ప్రపంచాన మరోమూల
మనదేశపు ఔన్నత్యం
ఓర్వలేని దుండగీళ్ళు
ఈ దేశపు పతాకాన్ని
ప్రజలముందు మడతవిప్పి
మంటలలో కాల్చినారు...

సెప్టెంబరు పదకొండు
రెండువేల ఒకటినాడు
ఇంధనాలు నింపుకున్న
మనదేశపు విమానాలె
ఆయుధాల వాహినిగా
ఈ ప్రపంచ వాణిజ్య
కేంద్రాలగు భవనాలను
పట్టపగలె కళ్ళఎదుట
కంపించగ కూల్చినారు
ఎగిరింది పతాకం
ఎత్తులోన సగం దించి
సంతాపం సూచించగ

టెరరిస్టుల నెదిరించే
అంతులేని సంకల్పం
మనదేశపు ఔన్నత్యం
నిలుపుకునే ఆదర్శం
హర్షిస్తాం.. హర్షిస్తాం

ఈ సంకల్పం నెరవేర్చగ
'అత్తమీది కోపాన్ని
దుత్తమీద చూపించకు''...
అసలైన మూలాన్ని
అవలోకన చేసుకొని
సమూలంగా వెంటనె
నిర్మూలం కావించు

ఎగరాలి కలకాలం
మనదేశపు పతాకం
మనదేశపు భావాలను
ప్రతిదేశం అనుకరించ
ఎగరాలి పతాకం... ఎగరాలి పతాకం...
చుక్కలతో చారలతో
రమ్యమైన రంగులతో
ఆకసాన ఉవ్వెత్తున
గాలిలోన రెపరెపమని
ఎగరాలి పతాకం... ఎగరాలి కలకాలం

# అమెరికాలో 'ధనం-ఘనమ్

- పరిణం శ్రీనివాసరావు

(డ్రెసింగ్‌టేబుల్, రెండుకుర్చీలు, గిన్నెలు) ప్రసన్న కుర్చుని ఉంటుంది. ప్రసాద్ ప్రవేశం

ప్రసాద్ : (గబగబా రెండు స్నాకులు తిని) అబ్బా చాలా ఆకలేస్తోంది. వంట అయిందా?

ప్రసన్న : అన్నీ తయారుగానే వున్నాయి! పోనీ అంత ఆకలితో "అవురావురని" రావడం కంటే రేపటినుంచీ 3 గంటలకు స్నాక్ కూడా ఇస్తాను. తీసుకెళ్ళండి!

ప్రసాద్ : అన్నట్లు ఇవాళ విశేషాలేమిటి? మీరోజూ రాజకీయాలు, షాపింగ్, 'ఊసి' కబుర్లు కాక! ఎవరయినా పిలిచారా? అమ్మాయి 'కీస్సీ' ఎక్కడ?

ప్రసన్న : అవును, మీనాన్నగారు, ఇద్దరు ఫ్రెండ్స్ పిల్చారు. మీ నాన్న ఏదో అర్జెంట్‌ట. ఆఫీస్ నుంచి రాంగానే పిల్వమన్నారు. ఎందుకో నాకు చెప్పలేదు. మీ పాత ఫ్రెండు ప్రకాశం ఫీనిక్స్ నుంచి, మరెవరో ఫ్రెండ్ ఫిల్లీ నుంచి పిల్చారు. నేను పేరగడగలేదు. ఇకపోతే అమ్మాయి క్రిష్ణ పైన డ్రెస్ అవుతోంది. ఎవరో ఫ్రెండ్‌తో బయటకు వెళ్ళుతుందట. బయటే భోజనం చేస్తానంది.

ప్రసాద్ : ఫ్రెండా? డేటా?

ప్రసన్న : మధ్యలో నన్నెందుకు ఆడగడం. పైనే ఉందిగా పుత్రికారత్నం, అడగండి.

ప్రసాద్ : అయ్యో! ఇంకేమైనా వుందా? పదిరోజుల పాటు నానామాటలు వినాలి, పడాలి.

ప్రసన్న : అయ్యో నారాత! కలికాలం కాకపోతే తండ్రి కూతురుకి భయపడటం ఏమిటండీ ఏమి విడ్డారం!

(ఇంతలో ఫోన్ రింగ్) ఫీనిక్స్‌నుంచి

ప్రకాశం : ఏం బాబూ! ఏం చేస్తున్నావ్? మీరు మాకన్నా రెండు గంటలు ముందుగా డిన్నర్, గిన్నర్ అయిపోయాయా?

ప్రసాద్ : గిన్నర్ ఇంకా అవలేదుకాని 'డిన్నర్‌మాత్రం' ఇప్పుడే అయిపోయింది. ఏమిటి ఇప్పుడు పిలిచావ్?

ప్రకాశం : ఏం లేదు. నీతో ఒక ముఖ్యమయిన విషయం మాట్లాడాలి! మా ఆవిడ పరిమళ ఇంకా ఇంటికి రాలేదు.

ప్రసాద్ : ఏమిటి పిల్లపెళ్ళిగురించా? మీ ఆవిడం పరిమళ రానీ! ఇది ఆడవాళ్ళిద్దరూ మాట్లాడుకునే విషయం. మనం తలదూర్చే అవసరంలేదు. అయినా నా సలహా అడిగేవు కనుక, మా ప్రసన్నతోపాటు నేనూ ఫోన్ తీసుకుంటానులే, మళ్ళీపిలు. మా నాన్న ఎందుకో అర్జెంట్‌గా ఇంటికి పిలవమన్నారుట.

ప్రసన్న : ప్రతిసారి ఫోనెందుకు చేస్తారో తెలుసుగా, ఇప్పుడూ అందుకే అయ్యుంటుంది

ప్రసాద్ : డబ్బు అవసరమా?

ప్రసన్న : అంతే అయ్యుంటుంది... (ఫోన్ కాకినాడ)

'హల్లో... నాన్నా నేనే.. ప్రసాద్‌ని... ఎందుకో పిల్చారుట?

పరంధామయ్య : ఆ! ఏం లేదురా? పుత్తినే! ఎలా ఉన్నార్రా మీరు?

ప్రసాద్ : బాగానే వున్నాం. మీరెలాగ ఉన్నారు?

పరం : మాకేంరా! అంతా క్షేమమే. పోయిన ఆదివారం నీ మేనల్లుడికి 21వరోజున మనింట్లోనే 'ఉయ్యాల పండుగ' జరిపాం. చాలాబాగా జరిగింది. 150 మందిపైగా వచ్చారు.

ప్రసాద్ : అలాగా! మంచిది. (ఫోన్‌మూసి) ప్రసన్నతో.. ఉయ్యాల పండక్కి 150 మందిని పిలవాలా?

పరం : ఒక ముఖ్యమైన పనిమీద ఫోన్ చేశానురా! మీ బావ ఉద్యోగ ప్రయత్నాల గురించి నీకు తెల్సుగా! ఈ మధ్య మనఊరి మునిసిపాలిటీ ఆఫీస్‌లో క్లర్క్ పోస్ట్ ఒకటి ఖాళీ అయింది. పైడబ్బులు కూడా బాగానే వస్తాయి. నీ సలహా ఏమిటి?

ప్రసాద్ : ఏ ఉద్యోగం లేకుండా ఖాళీగా వుండేకంటే ఇదే బాగుంటుందేమో! (బావగారికి అమెరికాలో ఉద్యోగం చూడరా ప్రసాద్ అనే పోరునుంచి అయినా బయట పడవచ్చు)

పరం : ఏదో! ఈ ఉద్యోగమయినా వస్తే వాళ్ళూ స్థిమితపడతారు (మరే)

పరం : అంతా బాగానేవుంది కానీ, లక్ష కట్టాలిటరా!

ప్రసాద్ : అలాగా! అయితే కట్టమనండి!

పరం : అదికాదురా ప్రసాద్, ఆ లక్షా ఎలాగో లాగ నవ్వు సర్దుతే, నీచెల్లెలి కాపురం ఒడ్డున పడుతుంది.

ప్రసాద్ : అలాగే? ఆలోచించి రేపు చెప్తాను. (ఆ! ఊ!)

ప్రసన్న : ఏమిటట గొడవ?

ప్రసాద్ : (ఆ! ఏమీలేదు!).....

(స్వగతంగా) ఇంట్లో అందరిలాగ నేనూ ఇంట్లోనే వుండక, అమెరికా ఎందుకు వచ్చానురా బాబూ, మా బావగారి వుద్యోగానికి నేనెందుకు లంచం డబ్బులు కట్టాలో, అందులో లాజిక్ ఏమిటో? నిజానికిప్పుడు బావగారి ఉద్యోగానికి కివ్వవల్సిన లక్షా నాన్న దగ్గర లేకనా? వుంటాయి. అయినా ఇవ్వరు. పోనీ మా అన్నా! నాలుగు చేతులాపైడబ్బులు బాగానే సంపాదిస్తున్నాడుగా! వాడు సర్దొచ్చుగా! ఊహు! అలా కుదరదు! చెల్లెలు పెళ్ళప్పుడు సరిగ్గా సంవత్సరం క్రితం బావకు కట్నం క్రింద పంపిన మూడులక్షలు ఏమయుంటుందా అని? పైగా ఈ మధ్య ఇంకోటి మొదలు పెట్టారు. ఆ ప్రకాశ్‌గాడిని చూడు! వాడమెరికా వచ్చి పట్టుమని 6 నెలలయిందో లేదో ఇప్పటికే పాతికలక్షలు పంపాడుట ఇంటికి. ఇంటిమీద ఇళ్ళు కట్టించాలని, సికిందరాబాద్లో ప్లాట్లు, హైద్రాబాద్‌లో ద్రాక్షతోటలు కూడా కొనాలని చూస్తున్నారట! అయినా నేనంత గొప్పవాణ్ని కాను. నాకా అంత ఓపికా, మేధస్సు, నైపుణ్యమూ, చాతుర్యమూ లేదంటే వినిపించుకోరు.

ఒరే ప్రసాద్! మీకక్కడెలా ఉంది. నీ ఉద్యోగమెలావుంది? మీకొచ్చే డబ్బులు సరిపోతున్నాయా? అక్కడి వాతావరణం అదీ మీకు

(cont'd Page 33)

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Professional Service**

**Plan your next trip with us!**

**Best Fares**

Call

**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491

Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

---

Millennium Info Tech

# Millennium Info Tech

**TEL: (609)-750 7120 FAX: (609)-750 1114** **<u>http://www.mitiweb.com</u>**

**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**

**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

## <u>GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW</u>

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**

**<u>Attend the Open house on this Saturday from 10AM to 12 PM.</u>**

**<u>We offer training in:</u>**

**Linux/UNIX/SOLARIS Admin.**
**Microsoft Technologies including <u>.NET</u>.**
**Oracle DBA.**
**Data Warehousing.**
**PeopleSoft.**
**Networking and other**
**HOT technologies.**

**<u>Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.</u>**

**<u>We are accepting resumes for following positions:</u>**

**People Soft CRM developers.**
**Oracle DBAs.**
**Cisco Network Engineers.**
**SIEBEL Developers.**
**Data warehousing and ETL Developers.**
**VB/ASP/.NET Web developers with Microsoft Certification.**

**<u>Send your resumes to Jobs@mitiweb.com</u>**

**With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.**

# కూచిపూడి నృత్యం-నాటకం

- బందా కనకలింగేశ్వరరావు

శాస్త్రీయ నాట్యమన నేమి? ప్రాచీన ప్రామాణిక గ్రంథములు ననుసరించి భరతుని నాట్యశాస్త్ర మత్యంత పురాతనమైనది. నందికేశ్వరుని 'అభినయదర్పణము' హస్త లక్షణ దీపిక, కోహల భరతము, దత్తిలము, సంగీత రత్నాకరము ఇవి అర్వాచీనములు. భరతుని నాట్య శాస్త్రోదాహృతములైన శిష్ట సంప్రదాయములనే అతని తరువాత రచయితల అంగీకరించిరి. కూచిపూడి నాట్య నాటక విధానము భరతముని ప్రోక్తమైన శాస్త్రీయ పద్ధతియే! పూర్వరంగపు జీంద్రధ్వజావిష్కరణ, సూత్రధారుని నాందీస్తుతి, అతను చేత బట్టు వక్రాంగము-ఇవి కూచిపూడి నాట్య శాస్త్రములో ముఖ్యాంకములు. నాట్య శాస్త్ర ప్రథమ ద్వితీయ ప్రకరణములలో ఈ వివరణ పేర్కొనబడినది. నేను ఎరిగినంత వరకు ఈ లక్షణములు మరియే యితర సాంప్రదాయిక నాట్యమునకును లేవు. అందువలన కూచిపూడి నాట్య విధానము తప్పక శాస్త్రీయ మనియే అంగీకరింపవలసి యున్నది.

కూచిపూడి, ఆంధ్రదేశాంతర్గతమగు కృష్ణామండలమున నొక కుగ్రామము, ఇక్కటి జనసంఖ్య 1500 మాత్రమే, కుటీర నివాసులు. విజయవాడ నుంచి 38 మైళ్ళ దూరము. పూర్వ మాగ్రామము కృష్ణానదీ తీరస్థమై యుండెనట. కొన్ని శతాబ్దుల క్రితమా నదీ ప్రవాహము మార్పు చెందుట వలన మూడు మైళ్ళ వెనుకకు ఆ గ్రామము తరలిపోయినది. కూచిపూడి యని పేరు వచ్చుట కూడ అర్థవంతమైన విషయము. "కుచల" అను వానిచే గ్రామము నెలకొన్నదనుట అసంగతము. "కుశీలవపురి" అనునదే కూచిపూడి యను నామమునకు మూలము కావచ్చును. కుశీలవులనువారు నాటక ప్రదర్శనము లిచ్చుచూ పర్యటించువారని శబ్దరత్నాకరమున నిర్వచింపబడినది."కుశీలవ" యను సంస్కృత పదమునకు "కుచీల" యనునది భ్రష్టరూపం. ఇప్పటికినీ తెలుగు దేశమున నటకులకు "కూచిగాంజ్లు" యను పర్యాయపదము వ్యాప్తి యందున్నది.

కూచిపూడి ప్రాంతము చారిత్రక ప్రశస్తి చెందినది కూడ కూచిపూడికి సమీపము నందున్న శ్రీకాకుళము క్రీ.పూ. రెండవ శతాబ్దిలో పరిపాలించిన శాతవాహన చక్రవర్తికి రాజధానియై యుండెను. బౌద్ధ పవిత్ర క్షేత్రమయిన "ఘంటసాల" కూచిపూడికి అనతిదూరమందు కలదు. సుప్రసిద్ధ పదరచయిత క్షేత్రయ్య జన్మస్థానము 'మొవ్వ' గ్రామ మిచట కెంతో సమీపమందు కలదు. కూచిపూడి పరిసరములు 20 శతాబ్దులనుంచి చారిత్రక ప్రాముఖ్యమునే గాక వైజ్ఞానికముగా కూడ ప్రముఖ స్థానమాక్రమించినది. కూచిపూడి నాట్యరీతులు వెలయక పూర్వమే ఈ ప్రాంతమును పరిపాలించిన ప్రభువులు దేవదాసీ నాట్యకళను ప్రోత్సహించి, దేవదాసీలకు యీనాము లొసగి పోషించిరి. దేవాలయములలో ఆరాధన వేళలందు వీరు దైవసన్నిధిని నాట్యము చేయుచుండిరి. శ్రీకాకుళ నగరములో మున్నూరు కుటుంబముల వారుండినట్లు చారిత్ర కాధారములు కలవు. కాకతి గణపతి దేవుని గజబలాధ్యక్షుడు జాయవు డిచట వాడే మార్గ, దేశిపద్ధతులను గురించి "నృత్యరత్నావళి" యను పేరుగల సంస్కృత గ్రంథములో రచించెను. చేబ్రోలు గ్రామమందున్న 300 దేవదాసీ కుటుంబములకు "మోదుకూరు" యను గ్రామమును దత్త మొనరించెనట. ఈ విషయముల ననుసరించి నాట్యకళ ఈ ప్రాంతాన బహుళ వ్యాప్తి చెందినట్లు స్పష్టమగుచున్నది. క్రమేణా యీ దేవదాసీలు దుర్వృత్తికిలోనై విద్యుక్తధర్మాలనే విస్మరించిరి. అందువలన, కళను పునరుద్ధరించవలసిన ఆవశ్యకము కలిగెను. సిద్దేంద్రుడీ యుత్తమ కార్యమునకు పూనుకొనెను. సిద్దేంద్ర యోగి ఎవరు? ఈ ఘన కార్యసాధనకు తోడ్పడిన పరిస్థితులెవ్వి?

కాకతీయ సామ్రాజ్య పతనానంతర మీ ప్రాంతమును గూడ కళింగరాజులు పరిపాలించిరి. 1263-1277 సంవత్సరములలో 1వ భానుదేవుడు రాజ్యమును పాలించెను. అతని మరణానంతరము అతని కుమారుడు బాలుడైనందువలన మంత్రియగు నరహరి తీర్థులు పరిపాలనా భారము వహించెను. ఈయన మధ్వమత స్థాపకుడగు ఆనందతీర్థులవారి శిష్యుడు. కళింగ రాజ్యమున ఆనాటికే జయదేవ రచిత 'గీతగోవిందము' ప్రజాదరణ పొంది యుండెను. బాలరాజు స్థానమున రాజ్య పరిపాలనము చేయుచుండిన నరహరి తీర్థులవారు శ్రీకాకుళము సందర్శించినపుడు 'గీతగోవిందము" ప్రతినిగొని వచ్చెను. పదునొకండు సంవత్సరము లాయన శ్రీకాకుళమున నివసించి కృష్ణభక్తిని వ్యాపింప జేసెను. కళింగము నుండి నటకులను శ్రీకాకుళమునకు రావించి స్థానిక కళాకారులకు అందు ప్రవేశము కల్పించెను. నరహరి తీర్థులవారీ ప్రాంతమును వదలి 'ఉడిపి"కి తరలిపోయి, ఆనందతీర్థులవారి నిర్యాణానంతరము తామేమఠాధిపత్యమును స్వీకరించిరి. ఈ కాలముననే రాధాకృష్ణుల ఆదర్శ పవిత్రప్రేమను వస్తువుగా స్వీకరింపబడి సంస్కృత భాషయందు గీతములు రచింపబడెను. వానినే స్థానిక కళాకారులు నాట్యమునందు పాడుచుండిరి. ఈ నటకులందరకు బ్రాహ్మణులే అధ్యాపకులు, గురువులు, నరహరి తీర్థులవారి శిష్యుడు గోపాలకృష్ణ సరస్వతి. ఈయన శ్రీకాకుళమున నివసించుచూ 128 నృత్యగేయములలో మహాభాగవతమును రచించెను. "శ్రీకృష్ణ జలక్రీడ" యను పేరిట నృత్య నాటికను రచించెను. "శ్రీకృష్ణ కర్ణామృతము"ను రచించిన లీలాశుకులు కూడా శ్రీకాకుళ నగర నివాసి. ఆదిలో వీరు శైవులు. నరహరి తీర్థులవారి సాహచర్యము వలన శ్రీకృష్ణభక్తిని అలవరచుకొనిరి. ఈ విధముగా 14వ శతాబ్దిలో కృష్ణభక్తి ఈ ప్రాంతములో విరివిగా వ్యాప్తిచెందెను. జానపద గేయములు, నాట్యరీతులు, శ్రీకృష్ణప్రభువునికి అంకితమయ్యెను. రాజనర్తకురాండ్రు దేవదాసీలు ప్రజాదరణ పొందిరి. కాలక్రమమునభగవద్భక్తి సడలిపోయి, దైవమునకు అంకితమయిన నిర్మల నాట్యకళ పతనమై, పోయినది. వారివారి పోషకులను తృప్తిపరచుటకై ఆటపాటలను దుర్వినియోగ పరచసాగిరి. కాని వీరి గురువులు మాత్రము నైతిక పతనమునకు లోనుగాక కళయొక్క ప్రాభవమును పోషించుచుండిరి.

సమీప గ్రామమునందు సిద్ధప్ప యనునొక యనాథబాలుడుండెను. అతని తలిదండ్రులెవరో యెవరికిని తెలియదు. జన్మతః బ్రాహ్మణ బాలుడని మాత్రమెరుగుదురు. నిరాశ్రయుడు, యధేచ్ఛాసంచారి. దయామయులగు, నిరుగుపొరుగు వారెవరో నితనికి ఉపనయనము చేసిరి. ఉపనయన ప్రాధాన్యమెద్దియో సిద్ధప్పకు తెలియదు. ఆరునెలల పసికందునిచ్చి యతనికి వివాహమొనర్చిరి. ఆమెదెప్పుడో ఇతడు విస్మరించినాడు. దేవాలయములందుగాని, సభలయందుగాని నాట్యము జరుగుచున్నదని వినుటే తడవు, అచట సిద్ధమయ్యెడివాడు, ఇతని అమాయకతను చూచి నటకులు సానుభూతి చూపుచుండిరి. వారెచట ప్రదర్శనమిచ్చిన నచట హాజరగు చుండెడివాడు కాని దేవాలయ పూజారులు మాత్రము ఇతడొక పతితుడని నిరసించుచుండిరి. శ్రీకాకుళమున ఆనంద తీర్థుల వారిచే నెలకొల్పబడిన మఠమొకటి యుండెడిది. రేయంతయు నాట్య, నాటక సందర్శనము వలన జాగరణ చేసి విసిగియున్న ఈ బాలుడు ఆ మఠములో తలదాచుకొని విశ్రమించి నిద్రించుచుండెడివాడు. ఒకరోజున శ్రీకృష్ణుడు తన యుదరముపై నాట్యము చేయుయున్నట్లు కలగని హఠాత్తుగా మేల్కాంచెను. "కృష్ణా! కృష్ణా!" యని కేకలు వేయుచు అటునిటు పరువెత్తుచుండెను. మఠాధిపతి కితని మనఃపరివర్తన యర్థమైనది.

ప్రసన్నచిత్తుడై యీ బాలుని కనికరించి "ఉడిపి" నగరమందున్న ప్రనధాన మఠమునకు విద్యాసముపార్జనార్థము పంపెను. మరునాడితడే మయినది సమీపవాసులెరుగురు. ఎల్లరు నతనిని విస్మరించిరి.

ఉడిపి ఆచార్యు లీ బాలునకు ఆశ్రమదక్షత నిచ్చి, ఉత్తమ జ్ఞానమార్గమునకు, విద్యాసముపార్జనకు ప్రవేశము కల్పించిరి. కఠినమగు ఆశ్రమనియమములకు క్రమశిక్షణకలవడిన యీ బాలుడు, యిరువది సంవత్సరముల నిరంతర కృషి ఫలితముగ, వేదవేదాంగములను, షట్శాస్త్రములను క్షుణ్ణముగా నభ్యసించి పండితుడాయెను. విశాల ఫాలతలము తీక్షతేజో విరాజమానమును నగు కనుదోయి యితని ప్రతిభను వ్యక్తపరచుచుండెను. నాట్యశాస్త్రము కూడ నితని పాఠ్యక్రమమునొక భాగము. అతని దేహముయొక్క ప్రతి కదలిక కూడ నొక శాస్త్రీయమగు "ముద్ర" గ పరిణితి చెందెను. సంస్కృతమున నితడు శ్లోకములు రచించెను. గంధర్వులను మరపనించునట్లుగ గానము చేయగల్గెను. గురుపాదముల యాశీర్వాదమును గ్రహించి, స్వస్థానమున కరుగుమని వారు ఆనతినొసగ శ్రీకాకుళము చేరెను. జన్మస్థానమెంతయో మార్పు చెందినట్లు కన్పించినది. అతనిని గుర్తించువారే లేరైరి. అచిరకాలముననే తానెవరైనదీ వెల్లడించెను. సంపూర్ణ పాండితీ ప్రతిభతో వెలుగు నతనిని ఆ యూరి పెద్దలు సంశయించియు, తుదకు గుర్తించి సన్మానించిరి. నాటినుండియు సిద్ధప్ప సిద్ధేంద్రుడాయెను. కృష్ణానది కావలి తీరమందున యొక పల్లెటూర బుట్టినింట నివసించుచున్న భార్యను కాపురమునకు దెచ్చుకొమ్మని గ్రామపెద్ద లతనిని బ్రోత్సహించిరి. మామగారికి తన యాగమన వార్త నంపెను. ఆ కుటుంబము వారు ఆశ్చర్యము నొందిరి. గర్భాదాన సముహూర్తమును నిర్ణయించి సిద్ధేంద్రు నాహ్వానించిరి. ఇప్పుడతని యర్ధాంగి సంపూర్ణ వికసిత కమలము వలెనున్నది. కృష్ణానదిని దాటియతను అత్తవారింటి కేగవలెను. ఆనందపూరిత హృదయుడై సునాయాసంగా మహానది నీదుకొనుచూ పవిత్రనదీ జలముపై వీచు శీతల మందమారుతమునకు తన్మయత జెందుచూ పయనించుచున్నం, ఆకస్మికముగ ఆకాశము మేఘాచ్ఛాదితమయినది. చీకట్లు కమ్మెను. పెనుగాలి వీవదొడగెను. నదీమధ్య నందున్న సిద్ధేంద్రుడు వెనుకంజ వేయనిచ్చగిపంలేదు. పెద్దతరంగ మొకటి యువ్వెత్తున లేచి యతని ముఖమును కప్పివేసెను. ఏమియు కనిపించుటలేదు. మునిగిపోవునను భీతి ఆక్రమించినది. ఇష్టదైవమగు శ్రీకృష్ణుని ప్రార్థించెను. తానీ యాపద నుండి తరించి బ్రతికినచో సన్యసింతునని మొదలిడెను. భక్తిపరవశుడై శ్రీకృష్ణుని గూర్చి గానమొనరించెను. ఆతుర సన్యాస స్వీకార చిహ్నముగ యజ్ఞోపవీతమును త్రెంపివేసెను. ఆ క్షణముననే యతడు సర్వసంగ పరిత్యాగి యయ్యెను. అభయ ముద్రాంకితుడగు శ్రీకృష్ణుని భాస్వద్రూపము సాక్షాత్కరించెను,. మరు నిముషమున అలల తాకిడికి ఆవలితీరమును చేరెను. మామగారి యిల్లు చేరినాడు. తన్ను తానెరిగించుకొనిన పిదప మామగారతని నాప్యాయతతో కౌగిలించుకొని సన్మానించెను. కుటుంబములోని వారందరు అతని రాకకుమిగుల సంతసించి తగు రీతిని నాతనిని గౌరవించిరి. అతనిని యభ్యంజన స్నాతుని జేసి పంచభక్ష్య పరమాన్న సమేతమగు దివ్యభోజనమిడిరి. మనోహరముగ నలంకరింపబడిన శయ్యాగృహమున నాతడు ప్రవేశించి సౌందర్యదేవత వోలె నునుసిగ్గున తలవాల్చి మౌనముద్రాంకితయగు ప్రియసతిని జూచినాడు. క్రేగంట నామె కొన్ని నిమిషములతనిని చూచి సంభ్రమాయత్తచిత్తయై భీతావహియై 'సన్యాసి! సన్యాసి" యని కేకలిడినది ఆ క్షణమందే సిద్ధేంద్రుడు తన యపరాధమును గ్రహించి శ్రీకృష్ణునకు తానొనర్చిన ప్రతిజ్ఞ స్మృతి పథమున మెరయ దేవదేవుని స్తోత్రము చేసెను. సత్యభామ సమేతుడగు యదుకుల నందనుడు ప్రత్యక్షమయ్యెను. అతని యానంద మవధులు దాటినది. దివ్యదంపతులదృశ్యులైరి. నేలపై బడియున్న భార్య వదనమండలమున సత్యభామాదేవి ముఖలక్షణములు కనుపించినవి. వైవాహిక విషయ వాంఛలను మరచిపొమ్మని సతి కుద్బోధించి యతడు గది వెలువడెను. తిరిగి నదిని దాటి శ్రీకాకుళము చేరెను. తనకు గల్గిన దివ్యానుభూతిని గురించి పదే పదే తర్కించినాడు. శ్రీకృష్ణదేవుని ప్రియతమ రాధ యనీ ఆచార్యులు ఉడిపియందుండగా బోధించిరి. రాధ ప్రకృతి స్వరూపిణియని కృష్ణపరమాత్మ పరుషుడు. ప్రకృతి తన ప్రభువగు పరంధాముని యాధీన, వారి పరస్పరానురాగమున విషయ కౌల్యత లేదని దివ్య ప్రణయమనీ ఆచార్యులు నిర్వచించి యున్నారు. క్షణకాల మాలోచనా నిమగ్నుడై యుండ విషయ సుఖేచ్ఛ యెందువలన నేర్పనడినదను ప్రశ్న మస్తిష్కమున బొడమినది. మనుజుని కామక్రోధాదులకు ఆలాటి ప్రభావమేల కలిగినది? అనుప్రశ్నలుదయించినవి. సృష్టికి మూలము అవశ్యకము కావున కామము పాపము కాదు. ధర్మబద్ధమైనపుడు దోషము కానేరదు. ధర్మనిర్వహణ కిది సాధనమనీఅతనికి తోచినది. సత్యభామ ప్రేమ అవధులు లేనిది. పరమపవిత్రము. తన నాథుడు సంపూర్ణముగ తనవాడు కావలెనని, ఆరాధించి తపించి, ప్రేమించినది. తన హృదయపద్మాన్ని దేవదేవుని పాదములపై నిడినది. నిష్కళంక పరిపూర్ణ ప్రేమయు భక్తికి చిహ్నమే. లక్ష్యము ధర్మబద్ధమైనచో అట్టి ప్రేమ నిస్స్వార్థము పాపము కాదు. సత్యాదేవి ఆశయము తన నాథుడు తనకే వశుడు కావలయునని తాను మాత్రమే పరిపూర్ణ కటాక్షమునకు అర్హురాలు కాగోరినది. పరమాత్మతో తాదాత్మ్యం చెందుటకు ప్రతిజీవియు నూరట జెందుట సహజమే కదా! ఇది నేరమా! ఇదియే భామభక్తి, దీనికే "మధురభక్తి" యని నామాంతరము. సిద్ధేంద్రుడీ భక్తి భావమునకు మూలపురుషుడు. ప్రతిభక్తుడును తానే భగవానుని ప్రియతమసతిననీ, అతడే లోకభర్తయని, క్షణకాలమేని ప్రాణేశ్వరుని వియోగము సహింపజాలని సత్యభామ స్థితిలో తానున్నట్లు భావించి తాదాత్మ్యం చెందెను. భక్తితన్మయత్వంలో అనేక గీతములను రచించి గానము చేసెను. ఈరచనే "భామాకలాప"మని పేరు గాంచినది. తన కృతులను దానే గానము చేయుచూ భక్త్యావేశమున నృత్యము చేయువాడు ఆ యూరిన గల కళాకారులందరును అతని గీతములను నేర్చుకొని ఆడుచూ పాడుచూ గానము చేయుచుండిరి. అప్పటివరకును జయదేవకృత "గీతగోవిందము" ప్రజాభిమానమును చేరగొని వ్యాప్తి యందుండెను. ప్రతివ్యక్తియూ తానే రాధననే తన్మయత్వమున నటించిరి. క్రమేణా "భామాకలాపము" విస్తృతిచెంది రాధస్థానమును సత్యభామ యాక్రమించెను. తమకును నేర్పవలసినదని ఆ యూరిదేవదాసీలు సిద్ధేంద్రునర్థించిరి. కలాపము నందలి గేయము కామోద్దీపకములు, దేవదాసీలిట్టి గేయాభినయమున కలవాటు పడినందువలన సంఘనైతిక స్థాయి పతనమైపోగల దన్నభీతివలన వారి కీ కలాపశిక్షణ నొసగుట కాయన విముఖుడయ్యెను. అందుచే వారి కోర్కెను త్రోసిపుచ్చెను. అందచందములు గల బ్రాహ్మణ బాలకుల నెన్నికచేసి వారికీ విద్య నేర్పెను. బ్రాహ్మణులింతకు పూర్వం నృత్యము చేయలేదు. వారిది ఆచార్య స్థానమే జన్మతః ఆటపాటల నభ్యసించే పక్షములో కులబహిష్కృతులగుదురని వెనుకంజ వేయ "ఉడిపి" మఠాధిపతి నుండి యనుమతి దెత్తుననీ, యీ కలాపము కేవలమొక దైవారాధన విధానమనీ నీతిదూరము కా జాలదనీ విద్యనేర్చినవారు "భాగవతు" లను పేరబరగుచూ గౌరవార్హులగుదురనీ, భామాకాలాపము మోక్షదాయకమనీ కులపెద్దలకు నచ్చజెప్పెను. స్త్రీలుమాత్ర మీ విద్యనేర్చుట కనర్హులు. నిషేధితులు బ్రాహ్మణ బాలురందరిచేత ఆ జన్మాంతమీ కళావ్యాప్తికే అంకితమై యుండునట్లు ప్రమాణము చేయించెను. ఈ ప్రతిజ్ఞకు చిహ్నముగ ప్రతి పసిబిడ్డ కటి ప్రదేశమునందొక చిన్నగంట కట్టించెను. ఈ ద్విజబాలురు తమ కుల పెద్దలచే వెలివేయబడినంత, గ్రామ సమీపమునందు గల యొక బంజరుభూమి యందు వారికి ప్రత్యేక నివాసగృహములు నిర్మింపజేసెను. ఆనాటికే గ్రామాదులలో పర్యటించుచు వీరు ప్రదర్శనలొసగుచుండిరి. వీరికి కుచేలులని నామమిడిరి. సిద్ధేంద్రుడు వారికి చక్కటి క్రమశిక్షణ నలవరచెను. ప్రతి నటకుడును వేదశాస్త్రములను క్షుణ్ణముగా నేర్చెను. వీరు త్రికాలములయందును సంధ్యావందన

మాచరింపవలయును. నాట్యమున కొక నిర్దిష్ట పాఠ్యక్రమమును నిర్ణయించెను. ఈ విధముగా 1350-1450 మధ్యకాలమందు వెలసిన సిద్ధేంద్రుడు కూచిపూడి విధానమునకు మూలవిరాట్టు.

దక్షిణ భారతదేశములోని కూచిపూడి నాట్యసంప్రదాయము అనతికాలముననే బహుజన రంజక మయ్యెను. క్రీ.శ 1507 ప్రాంతములో విజయనగరాధిపుడు వీరనరసింహ దేవరాయలవారీ బృందమును తమ యాస్థానమున కాహ్వానించెను. వీరు పయనమై దినాంతమున నొక యూరిలో విశ్రమించుచూ నడకసాగించిరి. కడప మండలములోని "సిద్ధపటం" అను గ్రామమున నొక రేయి విశ్రమించిరి. స్థానిక ప్రభువైన సంబేటు గురవరాయలు కటిక దుర్మార్గుడు. క్రూరుడు, సుంకములడిగి నపుడు ప్రజలీయనిచో అతిదారుణమైన శిక్షలు విధింపుచు గృహిణులను సైతము వీధిలో నిలిపి అవమానించెడి వాడు. కూచిపూడి భాగవతులీ కార్యమును, దారుణ హింసాకాండను చూచి సహించలేక విజయనగరము చేరి చక్రవర్తి సమక్షమున సంబెలు గురవరాజు దుండగములను వర్ణించుచూ నొక యంతర్నాటకమును ప్రదర్శించగా ఆ ప్రభువు గురవరాజు దుశ్యర్యలను విచారించి వానిని పట్టితెప్పించి చిత్రవధ గావించునట్లు శాసించెను. భాగవతులు సముచిత సత్కారములనందుకొనిరి.

విజయనగర సామ్రాజ్య పతనానంతరము అక్కడ రాజాస్థానములో వర్ధిల్లుచుండిన కవులు, గాయకులు నటకులు ఇత్యాది కళాకారులందరును తంజావూరు రాజ్యాస్థానమున కరుగగా అచ్చటి ప్రభువులు వీరికి ఆశ్రయమిచ్చి సన్మానించిరి. క్రీ.శ. 16వ సం.లో కూచిపూడి భాగవతులకు తంజాపుర రాజగు అచ్యుతరాయని ఆశ్రయాభిమానములు లభించెను. రాజదర్బారులో వేరొక ప్రదర్శన మిచ్చిరి. ప్రభువు సంతసించి వీరికి తన పేరుమీద "అచ్యుతపుర" మను యగ్రహారమున దానముగా నిచ్చెను. నేడీ గ్రామమే "మెలత్తూరు" అనుపేర బఱగుచున్నది. ప్రతి సంవత్సరమును భాగవత మేళము లిచట జరుగుచున్నవి. అందు తెలుగు యక్షగానములు ప్రదర్శించుదురు. వీరిలో ప్రముఖుడు బాలూ భాగవతార్. కొందరు కళాకారులు స్వగ్రామమగు కూచిపూడి వీడి పోజాలక అచటనే నిలిచిరి. అయితే వారికి రాజాదరణ లేదు. కృషి జీవనులు మాత్రమే. సర్కారు మండలములు గోల్కొండ నవాబు వశము కాగా కూచిపూడి కూడ నవాబు పరిపాలనలో చేరెను. నవాబులలో ఆఖరివాడగు "అబుల్ హసన్ తానీషా" 1678 సం॥లో తన సేనాపతియగు పింగళి మాదన్న తోడురాగా మచిలీపట్టణమును సందర్శింపనేగుచూ మార్గమధ్య మందున్న కూచిపూడి గ్రామములో నొకరేయి విశ్రమించెను. ఆ సమయమున రాజగోపాల దేవాలయములో కొందరు బాలురు భామా కలాపమును ప్రదర్శించుచుండిరి. నవాబువారి గానమాధుర్యమునకు తన్మయుడై తన సమ్ముఖమునకు పిలిపించి వారిచే భామాకలాపము తిరిగి ప్రదర్శింప జేసి మహదానంద భరితుడై, సేనాపతి సూచనపై కూచిపూడి గ్రామమును అగ్రహారముగా కళాకారులకు దానమొసంగి, ఫర్మానా జారీ చేయించెను. కూచిపూడి కళాకారులెంతయును సంతసించిరి. కాని అచిరకాలముననే భాగముల పంపిణీని గురించి అంతః కలహములు పొడమెను. తుదకు వివిధ కుటుంబముల వారికి భాగనిర్ధారణ చేయుచు 1763 సం.లో నైజాము నవాబు ప్రతినిధులగు మొసలికంటి కామోజీ పంతులు, కాండ్రేగుల జోగిపంతులు గారలచే "హారీఖత్తు" దస్తావేజు వ్రాయించబడెను. ఈ పత్రము ననుసరించి, వేదాంతం వెంపటి, హరి, భాగవతుల, పసుపర్తి, జోశ్యుల, మహంకాళి ఏలేశ్వరపు ఈ కుటుంబముల వారికి భాగములు నిర్ణయింపబడెను. ఈ దస్తావేజుల నకళ్లు నావద్ద నున్నవి. ఆయా కుటుంబముల వారీ నాటికిని యీనాము భూముల ననుభవించుచు కళాభివృద్ధికి అంకితమై జీవించుచున్నారు.

సిద్ధేంద్రుడు రెండు నృత్యనాటికలు రచించియున్నాడు. అవి "పారిజాతము" ,"గొల్లకలాపము" గొల్లకలాపమే తరువాత కాలములో "భామాకలాపము"గా వెలయుచున్నది. గొల్లకలాపమొక వేదాంత సంబంధమగు సంభాషణాత్మక గేయకావ్యము. ఈ సంభాషణ ఒక గొల్లపడుచు, ఒక బ్రాహ్మణుడు. వీరిరువురి మధ్య జరిగినది. మానవులందరు సమానం. కేవలం దైవభక్తియె ముక్తికి మార్గమని, యజ్ఞములు, తపములు నిష్ప్రయోజనములనీ గొల్లపడుచువాదన, కాలక్రమమున ప్రహ్లాద, రుక్మాంగద, హరిశ్చంద్ర, గయానాటకములు, రామనాటక మిత్యాది కథావస్తువులను నృత్యనాటకములుగా రూపొందించినారు.

ప్రతి కళాకారుడును దేహపరిశ్రమ విధిగా చేయవలెనను నియమము కలదు. వారి సర్వాంగములును, నటనకు, విన్యాసమునకును అనువగునట్లు మలచుటయే యిందుకు హేతువు. దండెములు, బస్కీలు వంటికాలు దండెములు అడవుసాము, చౌకం, మండెకొప్పు, కట్టెరవటు, జారు అడవు, నిలువు మొగ్గ, అలు, ప్రత్యాలి, ఇత్యాది సాము గరిడీలలో నేర్పరికావలెను. సంయుక్త అసంయుక్త హస్తములు. 108 కర్ణములు, మండలములు నాట్యశాస్త్రములో నిర్దేశింపబడిన విధముగా హస్తము, శిరము, కన్నులు, కనుబొమ్మలు-వీటి విన్యాసము కూడ విధిగా నేర్వవలసి యుండెను. నృత్యముతో పాటు శాస్త్రీయ సంగీతములో కూడ వీరు నిష్ణాతులు కావలెను. అలంకార శాస్త్రము కూడ వీరి పాఠ్యభాగము. నాయికా నాయక భావములు క్షుణ్ణముగ అభ్యసింతురు. రసప్రకరణము, చతుర్విధ నటనా రీతులు, అంగిక, వాచిక, సాత్విక, ఆహార్యములును నేర్తురు. గాత్ర సంగీతము, అందలి భావములను వ్యక్తీకరించు హస్తముద్రల అంతర్గతమగు భావములను కనులతోడను, లయబద్ధమైన పాదచలనము వలనను వ్యక్తీకరించు నైపుణ్యము కలిగియుండిరిర. పాఠ్యక్రమము ననుసరించి కూచిపూడి నాట్యవిద్య నేర్పబడును. పది సంవత్సరములు నిరంతర కృషి చేసినవే గాని యీ విద్యయందు కౌశలమలవడదు. వేషమునకు తగిన వస్త్రాద్యలం కరణములు కూడ విద్యార్థి తయారుచేసుకొనవలెను. నటకుడలంకరించుకొను యాభరణాదులన్నియు పుంగు, బాదికర్రతో చేసినవి. రంగురంగు గాజుముక్కలు ఆభరణములలో పొదిగెదరు. లక్కతోరంగులు తయారు చేయుదురు. స్త్రీ వేషధారణకు 32 విధముల ఆభరణములు పేర్కొనబడినవి. పురుష వేషమునకు 10 విధములైనవి కలవు. ఖడ్గము, ముఖాచ్ఛాదనము, రాజదండములతో సహా, సత్యభామ ధరించు నగలలో ప్రముఖమైనది. "జడబిళ్ళలు" దీనికి ప్రత్యేకమైన విలువ కలదట. శ్రీ మహావిష్ణువు మోహినీ రూపము ధరించి దేవదానవులకు అమృతము పంచియిచ్చు నప్పుడు అలంకరించుకొనెనట. విష్ణునకీజడతో పని తీరిపోగా కృష్ణావతార మెత్తినపుడు సత్యభామకు కానుకగా నిచ్చెనట. ఈ జడబిళ్ళలు ఒకదానికొకటి తొగరు దారముతో సంధింపబడి పై నుండి క్రిందవరకు జడను కప్పివేయును.

## విశ్వరూప చిహ్నము

ఈ కబరి బంధమునకు వామ పార్శ్వమున సూర్యబింబము వంటి'కుప్పె' యను అలంకరణము వేరొకటి కలదు. అర్ధచంద్రాకృతి గల "చంద్రవంక" యను మరియొకటి కుడివైపున నుండును. ఈ చంద్రవంక నుదురుపై పడునట్లు ముత్యాలు కూర్చిన దండయొకటి జడను కపోలమును కలుపుచు శిరోమధ్యమున పాపిట మీదుగా నుండి చిన్న చిలుకబొమ్మ చంద్రవంకమీద నొప్పుచుండును. జడమీద వరుస క్రమమున పైనుండి క్రిందకు దివ్యజ్ఞానమును సూచించు పాము పడగ, ఇరువది ఏడు నక్షత్రముల సూచించు పాము పడగ, ఇరువది ఏడు నక్షత్రముల సూచించు నిరువదేడు బిళ్ళలు, చివరిభాగమున త్రిభువనములను, నవగ్రహములను సూచించునట్లు కొయ్యముక్కలతో గుత్తులుగా మలచి బంగారురంగు పైపూత అలంకరణమును ధరించెదరు. ఇది విశ్వరూప చిహ్నమని భావము.

ఈ జడను నర్తకులు చాలా అభిమానించెదరు. భామకలాపమును ప్రదర్శించునప్పుడు సత్యభామ తెరమరుగుననే యుండి యీ జడమాత్రము అందరకు

కనిపించునట్లు తెరమీద వేయును. భామవేషధారితో సరిసమానముగా నటించగలిగిన వారెవరైన సభాసదులలో నేర్పు చూపవచ్చునని సవాలు విసురుట కట్లు చేయుదురుట. ప్రేక్షకుల నుండి సమాధానము లేకపోయిన సాటిలేని మేటి నటుడని బిరుదము నొందినట్లు భావింపబడునట. కూచిపూడి నాట్య కళావిశేషములు.

ఒక నృత్యనాటికనే కూచిపూడి నాట్యకళయని పేర్కొందురు. భరతనాట్య శాస్త్రము ననుసరించి రూపొందించబడిన ఈ నృత్యనాటిక, క్షీరసాగర మధనము, లక్ష్మీస్వయంవరము, త్రిపుర దహనములను పోలినది. నృత్త , నృత్య, నాట్యములను త్రివిధ లక్షణ సమ్మేళనమే నృత్యనాటిక. నృత్తభాగమున తీర్మానములు, జతులు, నృత్యమున శబ్దములు ఇందు జొప్పించబడి ఆహ్లాదకరములగుచున్నవి. శాస్త్రీయమును, స్వయం పూర్ణమును నగు నృత్యనాటిక కూచిపూడి రీతియందుద్భవించినది. నాట్యధర్మి, లోకధర్మి, వీటి సమ్మేళనము శ్రోతలను తన్మయులను జేయుచున్నది.

కూచిపూడి నాట్యరీతియందు నటకుడే స్వయముగా గానమాలపింప వలయును. ప్రసంగము చేయవలసిన పట్లులందు తాను మాత్రమే చేయవలెను. ఏకకాలమందే నృత్యాభినయము కూడా చేయవలయును. తాండవ, లాస్య, నృత్యములును కలవు. పురుష వేషధారులు తాండవమును, స్త్రీ వేషధారిణులు లాస్యమును ప్రదర్శింతురు. నిష్కళంకమగు శాస్త్రీయ సంగీతమునే వీరంగీకరింతురు. వేషధారణ పరికరములు ప్రత్యేకతను సూచించు సాంప్రదాయకములైనవి.

నటకుడు నాట్యశాస్త్రమును సంస్కృతభాషను విధిగా నేర్చి ప్రవీణుడై ఉండవలెను. శాస్త్రీయ సంగీతమునందు నిపుణులు కావలెను. కేవలము గ్రంధపరిచయమే కాక శాస్త్రీయ నృత్యరీతుల నభ్యసించి యుండువలయును. తరతరాలుగ కూచిపూడి కళాకారులు యావజ్జీవితము నీ కళకే అంకిత మొనర్చి వ్యాప్తి చేయుచున్నారు. విశుద్ధ నారీత్వము కలుషితమై పోవునని , సంఘము భ్రష్టమగునని యీ ప్రదర్శనములలో పాల్గొన కుండునట్లు స్త్రీలపై నిషేధము కలదు.

ప్రదర్శనములకు ఇదమిద్ధమను నాట్యరంగ స్థలముండదు. ఏ దేవాలయ ప్రాంగణమందో ఉన్నతమగు వేదిక నేర్పరతురు. అవనికల యవసరమే లేదు. వేదికపై ఇరువురు మనుజులు తెరగుడ్డను అటునిటు పట్టుకొని నిలుతురు. మరుగు నున్న నటకులు రంగస్థలమున ప్రవేశింపగనే తెరను తీసివేయుదురు. పాత్రధారి ప్రేక్షకులకు తన్ను తానెరుక పరుచుకొనును. దీనినే "ప్రావేశిక దరువు" అందురు. "నీ వెవరవు? ఏలవచ్చితివి?" అని సూత్రధారుడు ప్రశ్నించి కథను సంక్షిప్తముగా తెలుపును. సర్వసాధారణముగా వీరు ప్రదర్శించే కథలు భాగవతమునుండి సంగ్రహించినవే. అందువలన వీరికి "భాగవతులు" అను బిరుదమేర్పడినది. పండిత పామరజనుల కెల్లరకు వీరి ప్రదర్శనములు ఆనందదాయకము లైనవి.

కూచిపూడి నృత్య నాటకమొక మధుర రసఖండము. నృత్యము, పాత్ర పోషణ వలన ప్రేక్షకులు ముగ్ధులయ్యెదరు. నిరంతరము ఆమోదదాయకములై వెలయుచున్న నీ నృత్యనాటికలు, కొన్ని ప్రదర్శనములు మూడు రాత్రుళ్ళు వరుసగా జరుగుచున్నవి. కథ ఎల్లప్పుడును పౌరాణికమే.

కూచిపూడి కళావతంసులు కొందరు ఈ మధ్య తమ ప్రదర్శనలలో అనేక నృత్యరీతులను కూడ చేర్చిరి. వీనికే 'శబ్దము' లని పేరు. పౌరాణికమగు నేదేని యొక అఖ్యాయికను ఆధారముగా తీసికొని వినోదదాయకము లలితమునగు గేయములను కల్పించి నాటక మధ్యమున ప్రదర్శించుచుందురు. దశావతార శబ్దమును పెదపులివర్రు నివాసి సిద్ధాబత్తుని రంగాదాసు విరచితము, పాఠ్యభాగమునందు 'జతులు' చొప్పించబడినవి. 'ప్రహ్లాదశబ్దమ్, వేలత్తూరు వెంకటరామయ్య రచన, శ్రీరామ పట్టాభిషేకము, తులజాజీ శబ్దమ్ దీనిని 18వ శతాబ్దమున తంజావురము నేలిని తుకోజీమహారాజు ప్రశంస. ఇటులనే "శివాజీ శబ్దమ్", "తద్ది శబ్దమ్" కాళహస్తిరాజుల ప్రశంసా కావ్యము, ఇటువంటి శబ్దముల రీతుల ఇరువదింటిని కూచిపూడివారు ప్రయోగించుచున్నారను. నాటక మధ్యమును ప్రేక్షకులు విసిగినట్టు తోచిన ఈ జతులను వినోదార్థము ప్రదర్శింతురు.

పైని పేర్కొనబడిన నృత్యనాటకములు, శబ్దములు కాక కూచిపూడి కళాకారుల జయదేవుని గీత గోవిందము, నారాయణ తీర్థులవారి తరంగములు, క్షేత్రయ్య పదములు, లయ, తాళ బద్ధముగా నృత్యగానములు చేయుట కూడ అభ్యసించి యున్నారు. లీలాశుకుని శ్రీకృష్ణ కర్ణామృత శ్లోకములను అభినయింతురు. నాట్యభంగిమలు, విస్మయజనక మగు నైపుణ్యమును సహజత్వమును కూడ చూపెదరు. బాలగోపాల తరంగగానము చేయుచు అభినయించు గోపిక వేషధారి తలపై జలపూర్ణ కుంభము నిడుకొని నటించును. ప్రేక్షకుల వినోదార్థము ఇంకొక విద్యను కూడ వీరభ్యసించి సిద్ధహస్తులైరి. హాస్యోక్తులతో చిత్రవిచిత్ర వేషములతో కవ్వించి నవ్వించి గ్రామములలో పర్యటించుచుందురు. వీరినే పగటి వేషధారులు అని పిలిచెదరు.

ప్రదర్శన నారంభమున నాలుగు వేదములనుండి కొన్ని భాగములను వర్ణింతురు. నాట్యశాస్త్రము పంచమవేదమని ప్రసిద్ధి కదా. దీనిని బ్రహ్మదేవుడు సృష్టించెనని ప్రతీతి. ఋగ్వేదము నుండి పాఠ్యభాగమును, యజుర్వేదమునుండి అభినయము, సామవేదమునుండి గాత్రసంగీతమును, అధర్వమునుండి రసమును, సమ్మిశ్రితము నొనరించినట్లు విశ్వసింపబడుచూ ఉన్నది. అందువల్లనే నాలుగు వేదములనుండి కొన్ని భాగములను వర్ణించుటయు జరుగుచున్నది. తదుపరి రంగస్థలము పవిత్రోదకముచే శుద్ధి చేయబడును. దీనినే "పుణ్యాహవాచన" మనెదరు. అనంతరము రంగాలకంరణము ముగ్గులతో రంగులతో పిమ్మట ధూపము రంగాధి దేవతను ఏబది ఎనిమిది దీపములతో ఆరాధింతురు. ప్రేక్షకుల ఆశీర్వచనముల నర్థించుచు పూవులను వెదచల్లెదరు.

అనంతరము ఇంద్రధ్వజప్రతిష్ఠ, నాట్యశాస్త్రము నందు ఈ ప్రక్రియ సంబంధించిన ఐతిహ్య మొకటి కలదు. "అమృతమంధనము" వస్తువుగా నాటకమును రచియింపమని దేవేంద్రుడు భరతముని నర్థించెనట. ఇదియే తొలుత ఉద్భవించిన నృత్యనాటిక కావచ్చును. అసురులు తమకు కలిగిన అవమానమునకు కోపోద్రిక్తులై తమ పైశాచిక శక్తులచేత దేవతలను హింసించసాగిరి. భరతుడేమియు చేయజాలకపోయెను. రాక్షసుల మదమణచుటకై ఇంద్రుడు తన ధ్వజముచేత వారిని సంహరించెను. ఆ కారణముననే ఇంద్రధ్వజమునకు "జర్జర"మను నామాంతరము. దాని నింద్రుడు భరతున కొసగి ప్రదర్శనారంభమున రంగస్థలమున నిలుపుమని ఆనతిచ్చెనట. అసురుల కది ప్రాణాంతకమైనది. పిమ్మట నిరాటంకముగ ప్రదర్శనము జరుగునట్లు వినాయకస్వామి మీ రంగస్థలమునకు వచ్చి ఆశీర్వదించిపోవును. సూత్రధారుడు మరి ఇరువురుతో కలసి గురుప్రార్థనాదికములను బృందగానము చేయగా నాందీస్తోత్రముతో ప్రదర్శనము ఆరంభమగును.

సూత్రధారుడు తన ఒంకికఱ్ఱతో రంగస్థలమున నిలుచును. బ్రహ్మదేవుడీ కఱ్ఱను భరతునకు బహూకరించెనట. "కుటిలకమణి" దీనిపేరు. గురుస్తోత్రమైన పిదప ప్రేక్షకులనుద్దేశించి ఇతడు స్వాగత వచనములమకును, ప్రదర్శింపనున్న నాటకకథను చూరుల కెరుకచేయును. అప్పుడు నాటకారంభము, సూత్రధారుడే విదూషకుడు కూడ. అతడు హాస్యరసము చిప్పిలినట్లు మాటలాడు నేర్పరి కావలెను. హావభావ ప్రకటనలోను, వచో చమత్కృతియందును ఆరితేరిన వాడు విదూషకుడు.

కూచిపూడి కళాకారులలో కొందరు ప్రముఖులను పేర్కొని వారి కళా సేవను సంస్మరించుట సముచితము. గత శతాబ్దమున ప్రఖ్యాత పురుషులు - 1. వేదాంతం సాంబయ్య, 2. హరిచలపతి, 3. భాగవతుల రామయ్య . ఈయన గొల్ల కలాపమును స్వకపోల కల్పితములగు బాణీలను ప్రవేశపెట్టిన వ్యక్తి. 4. భాగవతుల దశరధ రామయ్య, 5 భాగవతుల రామదాసు, 6 నాగలింగయ్య, 7. సుబ్రహ్మణ్యం, 8. విస్సయ్య, 9. బొక్కా పార్వతీశం. ఇత్యాదులు. ఈ శతాబ్ది ప్రారంభ కాలంలో వెంపటి వెంకటనారాయణ ప్రసిద్ధ పురుషుడని అతని మేధాశక్తిని పెద్దలు నేటికిని ప్రశంసింపుచున్నారు.

వేదాంతం లక్ష్మీనారాణశాస్త్రి పలువురు శిష్యులనీ కళయందు ప్రతిభావంతులుగా తయారుచేసియున్నారు. ఆయనవలన శిక్షణపొందిన వారిలో కుమారి యామినీ

కృష్ణమూర్తి, ప్రఖ్యాత ఔత్తరాహిక నటకులు ఉదయశంకర్, రాగిణీదేవి, శాస్త్రిగారు తమ డెబ్బదవ యేట ప్రదర్శించిన అపూర్వ నాట్య విన్యాసమునుచూచి విభ్రాంత సమ్మోహితులైరి. కీ॥శే॥ చింతా వెంకటరామయ్య (వెంకటరామా నాట్యమండలి సంస్థాపకులు) ఆదర్శ గురువర్యుడు - సూత్రధారుడును. వీరి ప్రదర్శనల నెన్నో నేను చూచినాను. దాదాపు అరువది మంది శిష్యులను ఈ నాట్యకళయందు ప్రవీణులుగా చేసినారు. అట్టివారిలో వేదాంతం రాఘవయ్య, వెంపటి సత్యం, పసుమర్తి వేణుగోపాలకృష్ణశర్మ, ప్రత్యేక ప్రశంసనీయం. వెంకట్రామా నాట్యమండలి సంస్థాపకులు చింతా వెంకట రామయ్యగారి కుమారుడు కృష్ణమూర్తి. ప్రస్తుతం నాట్యమండలి అధినేత. పలు వ్యయ ప్రయాసలకోర్చి ఈ కళను దోహదము చేయు అతని కృషి ప్రశంసనీయము. స్త్రీవేషధారణకు రాష్ట్రపతి పతకమును బహూకృతినందిన సత్యనారాయణ కీయన గురువు.

పై విషయములను సమీక్ష చేయగా కూచిపూడి నాట్యకళ నిస్సంశయముగా శాస్త్రీయమని అంగీకరించక తప్పదు. భరతనాట్య శాస్త్రచోదితమగు నాట్యరీతి యనియు సిద్ధాంతీకరింపవచ్చును. పరంపరాగతమగు నొక విధానమని పేర్కొనుట సత్యదూరము. కూచిపూడి నృత్య నాటికల ప్రత్యక్షముగ చూడనివారెవ్వరో ఇట్లనవచ్చును. ఢిల్లీ నగరమున శాస్త్రీయములని ఆమోదింపబడిన నాట్యరీతుల నెరిగినవారిని రావించి, నిష్పాక్షికులగు నిపుణుల సమ్ముఖమున ప్రదర్శింపజేసెనిననే కూచిపూడి కళ శాస్త్రీయమగునా, కాదా యను సంశయము విచ్ఛిన్నము కాగలదు. నిర్ధుష్ట శాస్త్రీయ ప్రమాణములకు ఏ మాత్రము ఈ నాట్యము తీసిపోదని నా నమ్మకము.

కొలది కాలమునుండి కూచిపూడి నాట్యకళ యందు ప్రజలకు విపరీతమైన అభిలాష ఏర్పడింది. దేశమున నెచ్చట నాట్యకళా ప్రదర్శనము జరిగినను కూచిపూడి నాట్యము కార్యక్రమమందు జోడింపబడుచున్నది. కాని కృత్రిమ, సంకర నాట్యము కూడ కూచిపూడి యను పేరిట చెలామణి యగుచున్నది. ఈ సాంకర్యములను నివారించు తలంపుతో స్వచ్ఛమగు కళను వ్యాప్తిచేయనెంచి ఆ గ్రామమున ప్రముఖులైన కళాకారుల అధ్వర్యమున నాట్యకళాశాల యొకటి స్థాపితమై యున్నది. ఈ సంస్థకు అనుబంధముగా విద్యార్థులకు హాస్టలు కలదు. ప్రదర్శనశాల నిర్మాణములో నున్నది. యావద్భారత దేశమునుండి ఈ కళయందు శిక్షణ పొందదలచిన యువకులను ఆహ్వానించుచున్నాడను. కేంద్ర సంగీత అకాడమీ వారు, ఆంధ్రదేశ అకాడమీ వారు ఈ సంస్థకు ద్రవ్యసహాయము చేయుచున్నారు. ఇతోధికముగా ఆర్థిక బలము చేకూర్చవలసియున్నది. ❑

# ఆత్మ సంస్కరణం

* వల్లించకు నీతులను వందల్లో -
చెల్లించుకో కొన్నైనా చేతల్లో -
ఆవశ్యం ఆత్మ సంస్కరణం -
సాధ్యంకాకపోదు సమసమాజ నిర్మాణం!

* మానవ కళ్యాణం కోరే మహనీయత కాదు -
మారణహోమం చేసే దయారహిత దానవత కంటున్నా-
సాయం చేద్దామని నే సంకల్పిస్తే,
గాయం చేసే గండభేరుండమే నాకెదురైతే..!

ద్వేషం విషమై వర్షిస్తూంటే,
ప్రకృతి దాహం వికృత మౌతూంటే,
మనిషిని మనిషే కబళిస్తూంటే-
తిలకిస్తూన్న ఓ మనిషీ!
తిరుగుబాటు చెయ్యవెందుకనో?
ఇది కలికాలం
మాయా, మర్మాల మహానలం -
ఈ ఇలాతలం
ఇంద్రజాలాలకాలవాలం -
ఇదే రాగ, ద్వేషాల రసాతలం -
మహావ్యక్తుల, స్వార్థ శక్తుల రంగస్థలం!
వరకకట్నపు వడగాలిలో
వసివాడి, వడలిపోతూన్న వన్నె, చిన్నెల కన్నెతీవలు కొన్ని-
భయంకర, యమకింకరుల
కామాగ్ని కాహుతౌతూన్న కన్నె శలభాలు ఎన్నో - ఎన్నెన్నో!
నిరుద్యోగపు నిశీధిలో - నిరాశా వీధిలో
దారితెన్నుఁగానని దశాపురుషులు!
విత్తంతో విద్యనార్జిస్తూ విర్రవీగేవారు కొందరు-
పొత్తాల్లేక, అదుపులేని పొదుపుతో అలమటించే వారింకొందరు!
వెట్టిచాకిరిలో మట్టికరుస్తూన్న మందభాగ్యులు -
ఆలు, బిడ్డలకు కూడు, గుడ్డలు లేక కుమిలే అభాగ్యులు-
ధర వరల భారంతో ధరలో నిలువలేకపోతూన్న సామాన్యులు-
మొరలు వినే సురులు లేక, జీవచ్ఛవాలు'గా బ్రతుకుతూన్న 'మాన్యులు'

ఈ సమస్యల 'అమావాస్య'లో మన మేథస్సే
వేయి, వెలుగుల క్రాంతిరేఖ!
కోటి కాంతుల సూర్యప్రభ!
ఈ దారుణ పరిస్థితి-
నీచ మానవుల నిరాఘాట లీలల పరిణతి-
ఈ నరఘాతుకాల నిర్మూలనంలోనే మనకు నిష్కృతి!
ఆత్మ విమర్శనమిపుడవశ్యం-
మనో సంస్కరణమత్యావశ్యకం-
శుష్క సిద్ధాంతాలకు పలకాలి మనం స్వస్తి -
శృంఖలాలు ఛేదించకుంటే ప్రయోజనం నాస్తి -
అమానుష తిమిరాన్ని తరిమేసే దీప్తి-
ఆత్మస్థైర్యమే మన ఆస్తి!

## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

